# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -43 -ఆదివారం 12-10-2023 పేజీలు -4. వెల రూ.2/-




ప్రముఖ సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతి

8లో



## తెలుగు చిత్రపరిశ్రమలో మరో విషాదం

- అలనాటి నటుడు చంద్రమోహన్ కన్నుమూత
- అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతి
- వందలాది చిత్రాలతో అలరించిన దిగ్గజ నటుడు

హైదరాబాద్,నవంబర్11 జనవాహిని తెలుగు చలన చిత్రపరిశ్రమలో మరో తీవ్ర విషాదం నెలకొంది. దీపావళికి ఒక రోజు ముందు చీకట్లు అలము కున్నాయి. వెలుగుల దివ్వె దీపావళి చిత్రపరిశ్రమలో చీకట్లు నింపింది. ప్రముఖ సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతి చెందారు. ప్రస్తుతం ఆయన వయసు 82 సంవత్సరాలు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు.

ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రముఖులు చంద్రమోహన్ మృతికి సంతాపం తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు.

ఇక ఆయన అంత్యక్రియలు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలుస్తోంది

- మిగతా 2లో పేజిలో

## అధికారంలోకి వస్తే గిరిజన బంధు

పోడు భూముల పట్టాలు ఇస్తాం

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 10 ఏళ్లు వెనక్కి

మంత్రి హరీశ్?రావు కీలక వ్యాఖ్యలు

2లో



వివరాలు 2లో



### బెల్లంపల్లి,చెన్నూరులో

## కాంగ్రెస్ జెండా ఎగరాలి



- బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యలను తరిమి కొట్టాలి
- మేడిగడ్డతో కోట్లు మింగిన కెసిఆర్ ధరణికి ముందు రైతుబంధు ఎలా ఇచ్చారో చెప్పాలి
- కాంగ్రెస్ ప్రచార సభలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపు

మంచిర్యాల,నవంబర్11 జనవాహిని :ఇటు బెల్లంపల్లిలో, అటు చెన్నూరులో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి అని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బాల్క సుమన్, దుర్గం చిన్నయ్యలను తరిమి కొట్టాలని, వారి దుర్మార్గాలకు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ విజయ భేరి యాత్రలో భాగంగా బెల్లంపల్లిలో కాంగ్రెస్ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని, 2004లోనే ఉచిత విద్యుత్ అందించింది తమ పార్టీ అన్నారు. ధరణి లేకపోతే రైతుల భూములు పోతాయని సీఎం

- మిగతా 2లో పేజిలో

### భారతీయ జనతా పార్టీకి

## మరో షాక్?

కాంగ్రెస్? గూటికి చేరనున్న విజయశాంతి!



వివరాలు 2లో

## చంద్రమోహన్ మృతికి ప్రముఖుల సంతాపం

వెంకయ్యనాయుడు, సిఎం జగన్ తదితరు నివాళి సినీ ప్రముఖ నటుల సంతాపం



2లో

## దీపావళి పండగతో ఆనందం వెల్లివిరియాలి


శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్లు..ముఖ్యమంత్రులు



2లో

### ఎస్సీ వర్గీకరణకు

## కమిటీ వేస్తాం





- చట్టపరంగా చిక్కులు లేకుండా న్యాయం
- సామాజిక న్యాయానికి బిజెపి కట్టుబడివుంది
- 30 ఏళ్లుగా ఒకే లక్ష్యం కోసం పోరాడుతున్న వ్యక్తి
- మందకృష్ణ మాదిగను అభినందించిన ప్రధాని మోడీ
- దళిత సిఎం అంటూ మోసం చేసిన కెసిఆర్ అంబేడ్కర్‌ను ఓడించి
- అవమానించిన కాంగ్రెస్ మాదిగ విశ్వరూప సభలో ప్రధాని మోదీ వెల్లడి

హైదరాబాద్,నవంబర్11జనవాహిని

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా త్వరలో ఓ కమిటీ వేస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటన చేశారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన మాదిగ విశ్వరూప సభకు హాజరైన ప్రధాని మోదీ..ఈ కీలక ప్రకటన చేశారు. వర్గీకరణ కోసం మందకృష్ణ చేస్తున్న పోరాటానికి తమ మద్దతు ఉంటుందన్నారు. 30ఏళ్లుగా మందకృష్ణ ఒకే లక్ష్యం కోసం పోరాడుతున్నారన్నారు. ఇంత కాలం మాటలు చెప్పి .. అమలు చేయని రాజకీయ పార్టీల తరపున తాను క్షమాపణ చెబుతున్నాన్నారు. ఎస్సీ వర్గీకరణకు తాము కట్టుబడి

- మిగతా 2లో పేజిలో

### మైనార్టీలకు పెద్దపీట వేసిన

## ఘనత మాదే

- గత టిడిపి ప్రభుత్వం వారిని గాలికి వదిలేసింది
- బడ్జెట్‌లోనూ పెద్ద ఎత్తున న ఇధులు కేటాయించం
- ఉప ముఖ్యమంత్రి, మండలి డిప్యూటి పదవులిచ్చాం
- నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా సభలో సిఎం జగన్



విజయవాడ,నవంబర్11జనవాహిని

మైనార్టీలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని.. గతానికి, ఇప్పటికి మధ్య తేడాలు గమనించాలని సిఎం జగన్ అన్నారు. గత ప్రభుత్వంలో మైనార్టీలను టీడీపీ గాలికొదిలేసింది. డిప్యూటీ సీఎం హోదాతో మైనార్టీలను ఈ ప్రభుత్వం గౌరవిస్తోందన్నారు. ముస్లింలలో పేదలందరికి వైఎస్సార్ రిజర్వేషన్‌లు అమలు చేశారని సీఎం గుర్తు చేశారు. నలుగురు మైనార్టీలను ఎమ్మెల్యేలుగా గెలిపించుకున్నాం. మైనార్టీలకు మంత్రి వర్గంలో సముచిత

మిగతా 2లో

# ఎస్సీ వర్గీకరణకు కమిటీ వేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నామని స్పష్టం చేశారు. మాదిగల వర్గీకరణ కోసం త్వరలో కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టం చేశారు. మాదిగలకు అన్యాయం జరిగిందని మేం భావిస్తున్నాం. మాదిగల బిడ్డ బంగారు లక్ష్మణ్ నేతృత్వంలో నేను పనిచేశా. ఓ కార్యకర్తగా బంగారు లక్ష్మణ్ నుంచి ఎంతో నేర్చుకున్నా. తెలంగాణ లో మాదిగలకు జరుగుతున్న అన్యాయం కలిచివేస్తోంది. మందకృష్ణ ఆశయాలకు అనుగుణంగా నేను మీతో కలిసి పనిచేస్తా. 30 ఏళ్లుగా పోరాటం చేస్తున్న మందకృష్ణ నిజమైన యోధుడు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు. ఎంతో ప్రేమతో ఈ సభకు నన్ను ఆహ్వానించారని మోడీ అన్నారు. స్వాతంత్య్రం వచ్చాక అనేక ప్రభుత్వాలను చూశారు. ఆ ప్రభుత్వాలకు.. మా ప్రభుత్వానికి తేడా గమనించాలి. సామాజిక న్యాయానికి బీజేపీ కట్టుబడి ఉంది. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్ అనేది మా విధానం. మాదిగల పోరాటానికి మా సంపూర్ణ మద్దతు. వన్ లైఫ్, వన్ మిషన్‌లా మందకృష్ణ పోరాటం చేశారు. 30 ఏళ్ల మాదిగల పోరాటానికి నా సంపూర్ణ మద్దతు. పేదరిక నిర్మూలనే మా ప్రథమ ప్రాధాన్యం. న్యాయం చేస్తామని చెప్పి అనేక పార్టీలు మిమ్మల్ని వాడుకున్నాయి. పార్టీలు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం చేసేందుకు వచ్చా. ఇకపై మీరు ఏదీ అడగాల్సిన అవసరం లేదు. సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తున్నామని మోదీ అన్నారు. మాదిగల వర్గీకరణ కోసం త్వరలో కమిటీ వేస్తాం. మాదిగలకు న్యాయం జరిగేలా చూస్తా. ఎస్సీ వర్గీకరణ అంశానికి కట్టుబడి ఉన్నాం. మీ పోరాటంలో న్యాయం ఉందని భావిస్తున్నాం. మీ హక్కుల సాధనలో మా తరపున సంపూర్ణ మద్దతు ఇస్తాం. వర్గీకరణకు చట్టపరంగా ఇబ్బందులు లేకుండా చేస్తామని మోదీ అన్నారు. ఇది అణగారిన వర్గాల విశ్వరూప మహాసభ అని, మందకృష్ణ మాదిగ.. తన చిన్న తమ్ముడు అని ప్రధాని మోదీ అన్నారు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు, ఎంతో ప్రేమతో ఈ సభకు తనను ఆహ్వానించారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభకు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కిషన్‌రెడ్డి, ఈటల, బండి సంజయ్, లక్ష్మణ్, మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. మహాసభ వేదికపై మందకృష్ణ మాదిగ కంటతడి పెట్టారు. మందకృష్ణ మాదిగను ప్రధాని మోదీ భుజం తట్టి ఓదార్చారు. విశ్వరూప మహాసభకు వచ్చిన మోదీకి మందకృష్ణ మాదిగ ధన్యవాదాలు తెలిపారు. 'ఈ సభకు ప్రధాని మోదీ వస్తారని మేం ఊహించలేదు. ఈ సమాజం మమ్మల్ని మనుషులుగా చూడలేదు. ఈ సమాజం మమ్మల్ని పశువుల కంటే హీనంగా చూసింది.' మందకృష్ణ అన్నారు. పండుగ సమయంలో మనకు కావాల్సిన వారిమధ్యలోకి ఉండటం నాకు సంతోషంగా ఉంది.. అందుకే నేను రెట్టింపు ఉత్సాహంగా ఉన్నాను.. ఇంత పెద్ద సభ ఏర్పాటు చేసిన మందకృష్ణ మాదిగకు నా శుభాకాంక్షలు అన్నారు. మా ప్రభుత్వ తొలి లక్ష్యం పేదరిక నిర్మూలన.. అణగారిన వర్గాలకు అండగా బీజేపీ ఉంటుందన్నారు మోదీ. ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. 'తెలంగాణ పోరాటంలో అన్ని వర్గాలు పాల్గొన్నాయి. అధికారంలో వచ్చాక బీఆర్ఎస్ అందరినీ విస్మరించింది. ఎన్నో బలిదానాల తర్వాత తెలంగాణ ఏర్పడింది. దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ మాట తప్పారు. దళితుల సీఎం కుర్చీని కేసీఆర్ కబ్జా చేశారు. మాదిగ సామాజికవర్గాన్ని కూడా విస్మరించారు. తెలంగాణ అస్థిత్వాన్ని బీఆర్ఎస్ కాపాడలేకపోయింది. దళిత బంధుతో మాదిగలకు న్యాయం జరగలేదు. 3 ఎకరాల భూమి హామీని బీఆర్ఎస్ నిలబెట్టుకోలేదు. దళితబంధు పథకం వల్ల బిఆర్ఎస్ నేతలకే మేలు జరిగింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దళిత విరోధులు. ఆ రెండు పార్టీలతో దళితులు జాగ్రత్తగా ఉండాలి. కొత్త రాజ్యాంగం పేరుతో కేసీఆర్ అంబేద్కర్‌ని అవమానించారు. కాంగ్రెస్ వారు అంబేద్కర్‌ను ఎన్నికల్లో రెండుసార్లు ఓడించారు. కాంగ్రెస్ పార్లమెంట్‌లో అంబేద్కర్ చిత్రపటం కూడా పెట్టలేదు. అంబేద్కర్‌కు భారతరత్న కూడా కాంగ్రెస్ ఇవ్వలేదు. మేం వచ్చాకే అంబేద్కర్ ఫొటో పెట్టాం.. భారతరత్న ఇచ్చాం. గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత బీజేపీదే. తెలంగాణ అస్తిత్వాన్ని కెసిఆర్ ప్రభుత్వం కాపాడలేకపోయిందని మోదీ విమర్శించారు. ఇరిగేషన్ స్కీంలను ఇరిగేషన్ స్కామ్‌లుగా మార్చారు. ఢిల్లీలో ఆప్‌తో కలిసి బీఆర్ఎస్ అవినీతికి పాల్పడింది. లిక్కర్ స్కామ్‌లో రెండు పార్టీల ప్రమేయం ఉంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటేనే అవినీతికి నిదర్శనం. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసే ఉన్నాయి. ఒకరిపై ఒకరు పోటీ చేస్తున్నట్లు నటిస్తున్నారు. ఆ రెండు పార్టీల టార్గెట్ బీజేపీనే.' అని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వ తొలి లక్ష్యం పేదరిక నిర్మూలన. బీజేపీ మాత్రమే అణగారిన వర్గాలకు అండగా నిలిచింది. సమావేశంలో కాంగ్రెస్ పై తీవ్ర ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ను ఎన్నికల్లో రెండు సార్లు ఓడించిందన్నారు. పార్లమెంట్ లో కనీసం అంబేద్కర్ ఫోటో కూడా పెట్టనివ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత రత్న కూడా ఇవ్వలేదన్నారు. అలాగే ఇతర దళిత నేతల్ని కూడా కాంగ్రెస్ అవమానించిందని మండిపడ్డారు. దళితుడన రామ్ నాథ్ కోవింద్ ను.. గిరిజన వర్గానికి చెందిన ముర్మునుకూడా రాష్ట్రపతిగా ఓడించేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని విమర్శించారు. అవకాశవాద రాజకీయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సభకు హాజరైన వారికి మోదీ పిలుపునిచ్చారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. ఆప్ తో కలిసి ఢిల్లీలో బీఆర్ఎస్ లిక్కర్ స్కాం చేసిందన్నారు. సభకు హాజరైన ప్రధాని మోదీ.. ఎమ్మార్పీఎస్ మంద కృష్ణ మాదిగను వేదికపైనే ఆలింగనం చేసుకుని.. హత్తుకున్నారు. దీంతో సభలో ఒక్కసారిగా నినాదాలు మిన్నంటాయి. మోదీ ఆలి ంగనంతో.. ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు కృష్ణమాదిగ. కన్నీటి పర్యంతం అయ్యారు. ఉబికి వస్తున్న కన్నీటిని ఆపుకోలేకపోయారు. దీన్ని చూసిన ప్రధాని మోదీ.. తన సీటు పక్కనే మంద కృష్ణ మాదిగను కూర్చోబెట్టుకున్నారు. కుర్చీని దగ్గరకు తీసుకుని.. అతని భుజంపై చేయి వేశారు.. మంద కృష్ణ మాదిగను ఓదార్చారు. ఐదు నిమిషాలపాటు ఈ దృశ్యం సభలో ఆసక్తి రేపింది. ప్రధాని స్థాయి వ్యక్తి.. తనకు ఇచ్చిన గౌరవం, సభకు హాజరైన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, అభిమానుల కేరింతలతో సభ హోరెత్తింది. పరేడ్ గ్రౌండ్స్‌లో ఎస్సీ ఉపకులాల విశ్వరూప మహాసభలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలుగులో తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఇది అణగారిన వర్గాల విశ్వరూప మహాసభ అని, మందకృష్ణ మాదిగ.. తన చిన్న తమ్ముడు అని ప్రధాని మోదీ అన్నారు. ఇంతగా ఆత్మీయత చూపించిన మాదిగ సమాజానికి ధన్యవాదాలు, ఎంతో ప్రేమతో ఈ సభకు తనను ఆహ్వానించారని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# తెలుగు చిత్రపరిశ్రమలో మరో విషాదం

(మొదటి పేజీ (తరువాయి)

. 1942 మే 23న కృష్ణా జిల్లా పమిడిముక్కలలో ఆయన జన్మించారు. చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్. బాపట్లలో అగ్రికల్చర్ బీఎస్సీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఏలూరులో పనిచేశారు. సినిమాల్లో నటించాలనే ఉత్సాహంతో మద్రాసు వెళ్లి ప్రయత్నాలు మొదలు పెట్టారు. 1966లో 'రంగులరాట్నం' చిత్రంతో సినీరంగ ప్రవేశం చేశారు. అప్పటి నుంచి నటుడిగా, సహాయనటుడిగా, హాస్య నటుడిగా, క్యారెక్టర్ యాక్టర్‌గా ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించి మెప్పించారు. ఆయన హీరోగా నటించిన అనేక సినిమాలు పెద్ద విజయాలను సొంతం చేసుకున్నాయి. మొత్తం 932కిపైగా చిత్రాల్లో నటించారు. హీరోగా సుమారు 175 సినిమాలకు పైగా చేశారు. ప్రధానంగా కామెడీ పాత్రల ద్వారానే ఆయన విశేష ప్రేక్షకాదరణ పొందారు. ఆయన నటనకు గానూ రెండు ఫిల్మ్‌ఫేర్, ఆరు నంది అవార్డులు వరించాయి. పదహారేళ్ల వయసు.. సిరి సిరి మువ్వ లాంటి చిత్రాలో చంద్రమోహన్ తన నటనతో ఆకట్టుకున్నాడు. తెలుగు చిత్రపరిశ్రమలో తనదైన హావభావాలతో ఓ తరం ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. 1978లో రిలీజైన పదహారేళ్ల వయసు చిత్రం అప్పట్లో ఓ కొత్త ట్రెండ్ సెట్ చేసింది. శ్రీదేవి, మోహన్‌బాబుతో కలిసి చంద్రమోహన్ నటించారు. రాఘవేంద్రరావు డైరెక్షన్ లో వచ్చిన ఆ చిత్రం భారీ విజయం సాధించడమే గాకుండా ప్రేక్షకులు విశేషంగా ఆదరించారు. చక్రవర్తి అందించిన మ్యూజిక్ ఓ పెద్ద హిట్. కట్టు కథలు చెప్పి నేను కవ్విస్తే, నవ్విస్తే.. బంగారు బాలపిచ్చుక నవ్వాలి పకాపకా.. మళ్లీ మళ్లీ నవ్వాలి పకాపకా అంటూ సాగే సాంగ్‌లో చంద్రమోహన్ తన ట్యాలెంట్ చూపించారు. కుంటివాడి పాత్రలో హీరో చంద్రమోహన్ ఆ ఫిల్మ్‌లో నటించాడు. ఆనాటి ఫిల్మ్ లవర్స్‌ను ఈ సాంగ్ తెగ ఇంప్రెస్ చేసింది.

## అధికారంలోకి వస్తే గిరిజన బంధు

హైదరాబాద్,నవంబర్11 కాంగ్రెస్? అధికారంలోకి వస్తే తెలంగాణ పదేళ్లు వెనక్కి పోతుందని మంత్రి హరీశ్?రావు అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక గిరిజనులకు ప్రాధాన్యత పెరిగిందని తెలిపారు. 2009 మేనిఫెస్టోలో కాంగ్రెస్? అధికారంలోకి వస్తే తండాలని పంచాయతీలుగా మారుస్తామని చెప్పి.. మాట మార్చారని మండిపడ్డారు. కానీ వాళ్లకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి కేసీఆర్ తండాలను పంచాయతీలుగా మార్చారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందుకు గిరిజనులు తాగు నీరు లేకుండా ఇబ్బందులు పడ్డరోజులున్నాయని.. ఇప్పులు ప్రతి మారుమూల గ్రామానికి కూడా తాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. హస్తం నాయకులు అధికారంలో ఉన్నప్పుడు కనీసం తండాలకు రోడ్లు కూడా లేవని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం గిరిజనులకు 4 లక్షల ఎకరాల పోడు భూములు ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్? కళాశాలలను నిర్మించామని తెలిపారు. వారు విదేశాల్లో చదువుకునేందుకు ఓవర్సీస్?లో స్కాలర్?షిప్? ద్వారా ప్రతి విద్యార్థికి రూ.20 లక్షల సహాయం అందిస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సేవలాల్, కొమురం భీం జయంతి, సమ్మక్క-సారక్క పండుగలను అధికారికంగా బడ్జెట్? కేటాయించి మరీ జరుపుతుందని చెప్పారు. కేసీఆర్? ఇచ్చిన మాట ప్రకారం తండాలను పంచాయతీలుగా చేశారు. గిరిజన బిడ్డలకు 10శాతం రిజర్వేషన్? కల్పించారు. 4లక్షల ఏకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చారు. రైతు బంధు, ఉచిత కరెంటు ఇచ్చారు. మళ్లీ అధికారంలోకి వస్తే గిరిజన బంధు, లక్ష ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇస్తామని అన్నారు. తెలంగాణలో నిర్మిస్తున్న వైద్య కళాశాలు గిరిజనులు ఎంతో సహాయపడుతున్నాయన్నారు. 2 లక్షల ర్యాంక్? వచ్చినా.. వారికి వైద్య కళాశాలలో సీట్లు వచ్చాయని తెలిపారు. ఇది వరకు 2000 వేల ర్యాంకు వచ్చినా సీటు రాని పరిస్థితులు ఉండేవని పేర్కొన్నారు. రాష్ట్రంలో గిరిజనులు వృద్ధి చెందాలని 10శాతం రిజర్వేషన్? కల్పించారు. విద్య, ఉద్యోగాల్లో దీని ద్వారా ఉన్నత చదువులు చదివి జీవితాల్లో స్థిరపడుతున్నారని తెలిపారు.

## చంద్రమోహన్ మృతికి ప్రముఖుల సంతాపం

హైదరాబాద్,నవంబర్11 సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతిపట్ల మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, జూనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణతోపాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. చంద్రమోహన్ పరమపదించారని తెలిసి ఎంతో విచారించానని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. నాటి చిత్రాలు మొదలుకొని నిన్న మొన్నటి చిత్రాల వరకు నటుడిగా ఆయన ప్రాధాన్యత ఎనలేనిదని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తున్నానని తెలిపారు. ఎన్నో దశాబ్దాలుగా చలనచిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషించి, తనకంటూ ప్రత్యేక గుర్తింపుని సంపాదించుకున్న చంద్రమోహన్ అకాల మరణం చెందడం చాలా బాధాకరమని హీరోలు చిరంజీవి, మోహన్ బాబు, నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్,నిర్మాతలు అల్లు అరవింద్, దర్శకులు రాఘవేంద్రరావు తదితరులు సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాని, ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్దించారు. విలక్షణ నటుడు చంద్రమోహన్ అకాల మరణం సినిమా జగత్తుకు తీరని లోటని నందమూరి కల్యాణ్‌రామ్ అన్నారు. ఆయనతో పలు సినిమాల్లో కలిసి నటించి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.జీవితం క్షణికం, జీవం పోసిన పాత్రలు శాశ్వతమని సీనియర్ హీరో బాలకృష్ణ అన్నారు. అలాంటి ఎన్నో పాత్రలకు ప్రాణం పోసిన మన అలనాటి అభిమాన నటుడు చంద్రమోహన్ ఇక లేరంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రముఖ నటుడు చంద్రమోహన్ గారు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్ను మూయడం బాధాకరమని ఏపీ సీఎం జగన్ అన్నారు. తొలి సినిమాకే నంది అవార్డును గెలుచుకున్న ఆయన తెలుగు, తమిళ భాషల్లో వందలాది సినిమాల్లో నటించి తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. చంద్రమోహన్ గారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చెప్పారు.

## దీపావళి పండగతో ఆనందం వెల్లివిరియాలి

హైదరాబాద్,నవంబర్11 దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ తెలుగు రాష్ట్రాల గవర్నర్లు తమిళ సై, నజీబ్, ముఖ్యమంత్రులు కేసీఆర్ , జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరి ఇళ్లలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందం వెల్లి విరియాలని అన్నారు. జాగ్రత్తలు తీసుకుంటూ బాణాసంచా కాల్చాలని, కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని సీఎం కేసీఆర్ తెలిపారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగకు హిందూ సంస్కృతి, సంప్రదాయంలో విశేష ప్రాశస్త్యం ఉందని అన్నారు. 'దీపాల వెలుగులు మనలో అజ్ఞానాన్ని తొలగించి చైతన్యాన్ని రగిలించి నూతనోత్తేజంతో ముందడుగు వేసేలా ప్రేరణనిస్తాయి. జీవితం పట్ల స్పష్టతతో ఉంటే ప్రతి రోజూ పండుగే అవుతుంది. మనం పయనించే ప్రగతి పథంలో అడగడుగునా అడ్డుపడే నరకాసురుల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.' అని సీఎం పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, నిబంధనలు పాటిస్తూ, జాగ్రత్తగా కుటుంబ సభ్యులతో కలిసి బాణాసంచా కాల్చాలని దీపాల పండుగను ఉత్సాహంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి కృపా కటాక్షాలు తెలంగాణ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖ సంపదలు కలగాలని ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా ప్రతి ఇంటా సంతోషం వెల్లివిరియాలని, దీపాల పండుగతో ఆనందం నిండాలని సీఎం జగన్ ఆకాంక్షించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# మైనార్టీలకు పెద్దపీట వేసిన ఘనత మాదే




(మొదటి పేజీ (తరువాయి)

స్థానం కల్పించామని సీఎం జగన్ చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో పర్యటించారు. మైనారిటీస్ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేశాం. శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్‌గా ముస్లిం మహిళకు అవకాశం కల్పించాం. సాధికారిత అనేది మాటల్లో కాదు.. చేతల్లో చూపించాం. అన్ని రంగాల్లో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మైనార్టీల అభ్యున్నతి కోసం 2019 నుంచి అనేక మార్పులు తీసుకొచ్చాం. మైనార్టీలకు మంత్రి పదవి ఇచ్చేందుకు గత సర్కారు ఏనాడు చొరవ చూపలేదు. లంచాలు, వివక్షకు తావులేకుండా పాలన కొనసాగిస్తున్నాం. భిన్నత్వంలో ఏకత్వం అనేదే మన బలం. ప్రతి పేదవాడి సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని సీఎం పేర్కొన్నారు. ఇంద్రధనస్సులా అందరం కలిసే ఉన్నాం. ఈ ప్రభుత్వం ఒక్క జగన్‌దే కాదు.. మనందరిది. ప్రతి అడుగులోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కలుపుకుని వెళ్తున్నాం. వివిధ పథకాల ద్వారా రూ. 2.5 లక్షల కోట్లకు పైగా నగదు అందజేశాం. చంద్రబాబు హయాంలో మైనార్టీల సంక్షేమానికి రూ. 2 వేల కోట్లు ఖర్చు చేస్తే.. మన ప్రభుత్వంలో రూ.23 వేల కోట్లు ఖర్చు చేశాం. విజయవాడ నుంచి హజ్‌యాత్రకు వెళ్తే అవకాశం కల్పించాం. అదనపు భారం పడకుండా రూ.14 కోట్లు మన ప్రభుత్వం చెల్లించింది. ఇమాం, మౌజంలకు గౌరవ వేతనం అందిస్తున్నాం అని సీఎం జగన్ తెలిపారు. వివిధ పథకాల కింద పరిపాలన ప్రతి అడుగులో మీరు అందరు ఉన్నారు. ఆరోజు అదే ప్రభుత్వం, ఇప్పుడు అదే ప్రభుత్వం ముఖ్యమంత్రి మాత్రమే మారాడు. గతంలో ఈ సంక్షేమ డబ్బు అంతా ఎవ్వరూ జేబుల్లోకి వెళ్ళింది. మైనారిటీలకు నగదు బదిలీ, ఇతర సంక్షేమ పథకాలు రూపంలో వేల కోట్ల రూపాయలు అందించాం. షాదీ తోఫాకు 10వ తరగతి పాస్ అవ్వాలి అని నిబంధన పెట్టాము. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తున్నాం. ఇమామ్, మౌజం, పాస్టర్‌లకు గౌరవవేతనం ఇస్తోంది ఈ ప్రభుత్వం మాత్రమే. ముస్లింలకు దేశంలోనే తొలిసారిగా రిజర్వేషన్లు అమలు చేసింది వైఎస్సార్. ముస్లింల విషయంలో నాన్న ఒకడుగు వేస్తే నేను రెండడుగులు ముందుకు వేసాను. గత ప్రభుత్వం మైనారిటీలకు మంత్రి పదవి కూడా ఇవ్వలేదు. మా కేబినెట్‌లో మైనారిటీలకు ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చాను. శాసన మండలి వైస్ చైర్మన్, నలుగురికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చాను. నామినేటెడ్ పదవుల్లో 50 శాతం పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇచ్చాం అని చెప్పుకొచ్చారు.

# బెల్లంపల్లి,చెన్నూరుల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

(మొదటి పేజీ (తరువాయి)



కేసీఆర్, బీఆర్ఎస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. ధరణి వెబ్ సైట్ రాకముందు రైతు బంధు నగదు రైతుల ఖాతాల్లో ఎలా పడ్డాయో చెప్పాలని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. 30,500 కోట్లతో నిర్మించాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు కు 1,50,000 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనుడు సీఎం కేసీఆర్ అంటూ మండిపడ్డారు...బెల్లంపల్లి సభకు హాజరైన ఈ జన ప్రవాహాన్ని చూస్తోంటే గోదావరి నది ఈ మైదానంలో ప్రవాహించినట్లుంది అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు వినిపించే పేరు కాకా వెంకటస్వామి. దేశంలో గాంధీ కుటుంబంలా తెలంగాణలో వెంకటస్వామి కుటుంబం కాంగ్రెస్ పార్టీకి పట్టాదారులన్నారు. గడ్డం వినోద్, వివేక్ లను అత్యధిక మెజారిటీతో గెలిపంచాలని ఓటర్లను రేవంత్ కోరారు. ఆదిలాబాద్ ఆత్మగౌరవం పెరగాలంటే ఈ ఇద్దర్నీ గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆదిలాబాద్ ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం కేసీఆర్ ఇసుక మీద ప్రాజెక్టులు కట్టిన ఘనుడు అంటూ తెలంగాణ సీఎంపై రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. తుమ్మిడిహట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ మెడిగడ్డకు తీసుకెళ్లిండు. ఇప్పుడు చూస్తే మేడిగడ్డ కుంగిపోయింది.. అన్నారం మిగిలిపోయింది. సీఎం కేసీఆర్ కట్టిన కాళేశ్వరం వాన వస్తేనే కుంగిపోయిందని.. అంత పెద్ద ప్రాజెక్టును ఇసుక మీద ఎవరైనా కడతారా? అదేమైన పేక మేడనా? అని ప్రశ్నించారు. మేడిగడ్డ అణా పైసకు పనికిరాదు.. అన్నారం అక్కరకు రాదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను తొలగిస్తాం' అని రేవంత్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు. కానీ తెలుగు

రాష్ట్రాల్లో ఉచిత కరెంట్ కు కాంగ్రెస్ పార్టీ పేటెంట్. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చి తీరుతాం. ధరణి తీసేస్తే రైతు బంధు రాదని కేసీఆర్ అబద్ధాలు ప్రచారం చేస్తుండు. అయితే ధరణి రాకముందు 2018లో కేసీఆర్ రైతు బంధు ఎలా ఇచ్చారు?. ధరణి కంటే మెరుగైన టెక్నాలజీని కాంగ్రెస్ అందుబాటులోకి తీసుకొస్తుంది. రైతు భరోసా ద్వారా రైతులకు ప్రతీ ఎకరానికి ఏటా రూ.15వేలు, రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12వేలు అందిస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం ఇచినట్లే... కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుంది. కాంగ్రెస్ గెలువుతోనే ఆదిలాబాద్, రాష్ట్రం సైతం అభివృద్ధి చెందుతుందని' టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## భారతీయ జనతా పార్టీకి మరో షాక్?

హైదరాబాద్,నవంబర్11:రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి మరో షాక్? తగలనుంది. ఇప్పటికే పార్టీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్? రెడ్డి, ఏనుగు రవీందర్?రెడ్డి తదితరులు కాంగ్రెస్ గూటికి చేరగా.. త్వరలోనే విజయశాంతి ఆ లిస్టులోకి చేరనున్నారు. నేడో, రేపో హస్తం తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ మేరకు పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి వెల్లడించారు. 'విజయశాంతి కాంగ్రెస్‌లోకి వస్తారు. నేడో, రేపో పార్టీలో చేరతారు' అని స్పష్టం చేశారు. గాంధీభవన్?లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడిన మల్లు రవి.. తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణ జరుగుతుందని పేర్కొన్నారు. సినీ నటి విజయశాంతి లాంటి వారంతా కాంగ్రెస్‌లోకి వస్తున్నారని తెలిపారు. కంటోన్మెంట్‌లో గద్దర్ కుమార్తె వెన్నెలను గెలిపించడానికి పార్టీ నాయకులు కలిసికట్టుగా పని చేస్తున్నారని వెల్లడించారు. ఈ నెల 30న జరిగే ఓట్ల యుద్ధంలో బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించడానికి ప్రజలు ముందుకు వస్తున్నారన్నారు.

# తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ కీలక బాధ్యతలు

## ప్రచార కన్వీనర్‌గా నియామకం





హైదరాబాద్,నవంబర్11 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరిన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కు.. పార్టీ అధిష్ఠానం కీలక బాధ్యతలను కట్టబెట్టింది. దీంతో కాంగ్రెస్ పార్టీకి ప్రచారంలో నవీన్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. మొదట తన సొంత పార్టీ తరపున మేడ్చల్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించిన మల్లన్న.. తన పార్టీ లీగల్ వ్యవహారాలు కొలిక్కి రాకపోవటంతో.. కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగాలని భావించారు. కానీ.. కాంగ్రెస్ నాయకత్వం జరిపిన చర్చల తర్వాత.. పార్టీలో అధికారికంగా చేరటమే కాకుండా.. ఆ పార్టీని గెలిపించే బాధ్యతలను కూడా తన భుజాలకు ఎత్తుకున్నారు తీన్మార్ మల్లన్న. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీపై.. కేసీఆర్ కుటుంబంలో తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించే మల్లన్నకు సోషల్ మీడియా వేదికగా మంచి ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. దీంతో.. ఆయన మాటలకు, ప్రభుత్వాన్ని నిలదీసే విధానాన్ని ఈ ఎన్నికల్లో వాడుకునేందుకు కాంగ్రెస్ పెద్ద ఎ÷-లానే వేసింది. అయితే.. ప్రచార కమిటీ ఛైర్మన్‌గా ఉన్న మధుయాష్కీ గౌడ్.. ఎల్బీనగర్ బరిలో ఉండటంతో.. క్యాపెయినింగ్‌కు సంబంధించిన వ్యవహారాలను ఇప్పుడు మల్లన్న చూసుకోనున్నాడు. ఇప్పటికే రేవంత్ రెడ్డి మాటల తూటలతో ప్రత్యర్థులను బహిరంగ సభలలో నిలదీస్తుండగా.. ఆయనకు మల్లన్న తోడవటంతో కాంగ్రెస్ ప్రచారం మరో స్థాయికి చేరనుదని శ్రేణులు భావిస్తున్నాయి. కన్వీనర్‌గా నియమిస్తూ వెల్లడించిన ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొనగా.. ప్రచారానికి సంబంధించిన షెడ్యూల్, ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. నామినేషన్లకు రేపు ఒక్కరోజే సమయం ఉండటంతో.. ఆ పర్వం పూర్తయిన వెంటనే ప్రచార పక్రియను వేగవంతం చేసేలా ఎ÷-లాన్ చేయనున్నారు. ఇప్పటికే రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ ఈ నెల 15 తర్వాత తెలంగాణపై ప్రత్యేక ఫోకస్ పెట్టి ప్రచారం చేయనున్న నేపథ్యంలో.. అటు అభ్యర్థులు, శ్రేణులతో సమన్వయం చేసుకుంటూ ప్రచారా కార్యక్రమాలను ఖరారు చేయనున్నారు. మరోవైపు.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కొడంగల్, కామారెడ్డి స్థానాల్లో పోటీ చేస్తుండగా.. ఆ రెండింటిపై దృష్టి పెడుతూనే మిగితా అభ్యర్థుల ప్రచారానికి కూడా హాజరవుతున్నారు. ఇక.. తీన్మార్ మల్లన్న కూడా తోడవటంతో ఆయా సభల్లో.. మల్లన్నను కూడా గట్టిగా వాడనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే.. ప్రభుత్వ వైఫల్యాలు, కేసీఆర్ కుటుంబ పాలనను తీవ్ర స్థాయిలో ఎండగడుతూ.. సోషల్ మీడియా వేదికగా తనదైన శైలిలో ముందుకెళ్తోన్న మల్లన్న.. ఇప్పుడు కూడా సర్కార్ వ్యతిరేక వర్గాన్ని కాంగ్రెస్ వైపు తిప్పుకునేందుకు వ్యూహాన్ని అమలు చేయనున్నట్టు తెలుస్తోంది. ఇటు ప్రత్యక్షంగానూ, అటు పరోక్షంగానూ ప్రచారంలో తనదైన శైలిలో స్టాటజ్రీలతో.. కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కృషి చేయనున్నట్టు తెలుస్తోంది. అయితే.. కేసీఆర్ తిట్టటంలో రేవంత్ రెడ్డి తర్వాత మళ్లీ తీన్మార్ మల్లన్నే అన్నట్టుగా ఆయన విమర్శలు చేస్తుండగా.. ఇప్పుడు ఇద్దరు కలిసి ప్రచార బరిలోకి దిగితే.. ప్రత్యర్థులకు చింతపండే అంటూ హస్తం శ్రేణులు ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు.

# దివ్వెల పండుగ దీపావళి

తిరుమల,నవంబర్11 శుభం కరోతి కల్యాణం ఆరోగ్యం ధన సంపదః శత్రుబుద్ధి వినాశాయ దీపజ్యోతి నమోస్తుతే..అన్నారు. దీపం శుభం చేకూరుస్తుంది. ఆరోగ్యాన్నిస్తుంది. సంపదలను అందిస్తుంది. శత్రువును అంతమొందిస్తుంది. అంత మహిమాన్వితమైన దివ్వెల పండుగ దీపావళి.మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడతాయి పండుగలు. ఒక్కో పండుగ వెనుక అనంతమైన అంతరార్థాలున్నాయి. అవి మన జీవితాన్ని ప్రతిబింబింప చేస్తాయి. 'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే చందాన ధర్మాన్ని స్థాపించటం కోసం పరమాత్మ అవతరించి నప్పుడల్లా ప్రాణికోటికి అదొక పండుగే. అలాంటి పర్వదినాల్లో ఆశ్వయుజ మాసంలో అమావాస్య నాడు వచ్చే దీపావళి ఒకటి. 'దీపం జ్యోతిః పరబ్రహ్మ దీపం జ్యోతిః జనార్దనః దీపో హరతు మే పాపం సంధ్యాదీపం నమోస్తుతే!' అన్నారు.దీపం వెలుగుకు చిహ్నం, జ్ఞానానికి ప్రతీక అజ్ఞానమనే రాక్షస సంహారం. అనంతరం జ్ఞానం అనే దీపం ప్రకాశిస్తుంది. అందుకు గుర్తుగా దీపావళి వేడుక చేసుకుంటాం.

# బిర్యానీ సెంటర్లకు పెరిగిన ఆర్డర్లు

– కార్యకర్తల కోసం నేతల వెచ్చింపు

హైదరాబాద్,నవంబర్11ఎన్నికలంటే.. ప్రచారం.. ప్రసంగాలే కాదు.. రుచికరమైన వంటకాలతో అందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేయాల్సిందే. పార్టీ నేతలు.. కార్యకర్తలు.. ప్రచారానికి వెంట నడిచే మహిళలు, పురుషులకు నోరూరించే రుచికరమైన విందు ఉండకపోతే వారంతా వెనక్కి పోతారు. ఫలితంగా ప్రస్తుతం హైదరాబాద్ బిర్యానీకి విపరీతమైన డిమాండ్ పెరిగింది. ఎన్నికల సీజన్‌లో నేతల వెంట తిరిగే అభిమానులు, కార్యకర్తలు బిర్యానీ లేకపోతే ప్రచారానికి డుమ్మా కొడుతున్నారు. ముందురోజు పిలుపు వచ్చిన వెంటనే బిర్యానీ ఉండాల్సిందేనని తేల్చిచెబుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితులు జయాపజయాలు ఎలా ఉన్నా మందు, బిర్యానీ పెట్టడం అభ్యర్థులకు సవాల్‌గా మారింది. అందుకే అడిగిన వెంటనే కాదనలేక పోతున్నారు. ఓట్ల పండగ పుణ్యమాంటూ వంటమేస్త్రీలకు గిరాకీ ఏర్పడింది. ఉదయం, సాయంత్రం సుమారు 200–300 మందికి వంట చేసే అవకాశం దక్కిందంటున్నారు. హైదరాబాద్‌లో పలు బిర్యానీ సెంటర్లకు కూడా గిరాకీ పెరుగుతోంది. ఆర్డర్లను బట్టి బిర్యానీలు అందిస్తున్నారు. హోటల్‌లో ప్రతిరోజూ 3000–4000 వరకూ అదనంగా చికెన్ బిర్యానీ ప్యాకెట్లు విక్రయిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అధికంగా ఓటర్లు శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఉప్పల్, ఎల్బీనగర్ వంటి నియోజకవర్గాలు, నగరంలోని కీలకమైన జూబ్లీహిల్స్, ముషీరాబాద్, ఖైరతాబాద్ పరిధిలో ఫంక్షన్ హాళ్లు, అపార్ట్‌మెంట్స్ సెల్లార్లను అద్దెకు తీసుకొని వంటశాలలుగా మార్చుతున్నారు. ఈనెల 13 నుంచి కార్తికమాసం ప్రారంభంతో శాకాహార వంటకాలు కూడా చేయాల్సి ఉంటుందనే అభిప్రాయం పలువురు వ్యక్తంచేశారు. బిర్యానీ లేకపోతే ప్రచారానికి డుమ్మా కొడుతున్నారంటూ గల్లీ లీడర్లు వాపోతున్నారు. వీళ్లను ఒప్పించి నాయకుడి వెంట నడిపించేందుకు రోజూ ప్యాకెట్లు కొనటమో, వంటకాలు చేయించటమో చేస్తున్నారు.

# 13న సెలవు కోసం సిఎస్ లేఖ

ఎన్నికల విధుల్లో లేని వారికే వర్తింపు


హైదరాబాద్,నవంబర్11:దీపావళి సందర్భంగా సోమవారం ప్రభుత్వ సెలవు ప్రకటించేందుకు అనుమతించాలని ఎన్నికల సంఘానికి సీఎస్ శాంతి కుమారి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 13న నామినేషన్ల పరిశీలన పక్రియ ఉంది. నెగోషియెబుల్ ఇన్స్టుమ్రెంట్ యాక్టు ప్రకారం ప్రభుత్వ సెలవు ప్రకటనకు నామినేషన్ల స్క్రూటినీ పక్రియ అడ్డంకిగా మారింది. దీంతో పూర్తి స్థాయి సెలవును ప్రకటించే అవకాశం ప్రభుత్వానికి లేదు. అందువల్ల ఆప్షనల్ హాలిడే లేదా ఎన్నికల పక్రియతో సంబంధం లేని ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు సెలవు ఇచ్చేందుకు అనుమతించాలని కోరుతూ సీఈఓకు ప్రభుత్వం లేఖ రాసింది. ఎన్నికల విధుల్లో ఉన్నవారికి మినహాయించి, మిగతా వాళ్లకు ఆప్షనల్ హాలీడే ప్రకటించే అవకాశం ఉంది.

# ఢిల్లీలో పెరిగిన కాలుష్యం

– స్కూళ్లకు పదిరోజుల సెలవు

న్యూఢిల్లీ,నవంబర్11 కాలుష్యం కారణంగా ఢిల్లీ స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. ఎప్పుడూ ఎండాకాలం సెలవులు చూసిన పిల్లలు.. ఇప్పుడు చలికాలం సెలవులు ఎంజాయ్ చేస్తున్నారు. నవంబర్ 9 నుంచి 18వ తేదీ 10 రోజులపాటు శీతాకాలం సెలవులు ప్రకటించారు. ఢిల్లీలో ఇప్పుడు చలికాలమే.. కాకపోతే పొల్యూషన్ కాలం నడుస్తుంది. ఊపిరి తీసుకోవటానికి కూడాఇబ్బంది పడేంతగా.. గాలి కాలుష్యం అయ్యింది. పిల్లలు, పెద్దలు అని తేడా లేకుండా జనం అంతా స్వచ్ఛమైన గాలి కోసం దేవుడిని ప్రార్థిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం విపరీతంగా పెరిగిపోవటంతో.. అన్ని స్కూల్స్ కు పది రోజులు సెలవు ప్రకటించింది ప్రభుత్వం. దీని వల్ల స్కూల్ బస్సులు రోడ్డెక్కవు.. దీంతో పొల్యూషన్ కొంత తగ్గుతుంది. అంతే కాకుండా పిల్లలు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారు. ట్రాఫిక్ కంట్రోల్ చేయటం.. వాహనాలను రోడ్డెక్కకుండా కట్టడి చేసే ఉద్దేశంతో పాటు.. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని 10 రోజులు శీతాకాలం సెలవులు ప్రకటించింది. వాయు కాలుష్యం అప్పటికీ.. అంటే నవంబర్ 18వ తేదీకి తగ్గకపోతే.. ఈ సెలవులను మరో వారం పొడిగించే అవకాశాలు లేకపోలేదు అంటున్నారు నిపుణులు. ప్రస్తుతం ఇచ్చిన సెలవులను.. డిసెంబర్ నెలలో ఇచ్చే క్రిస్మస్ హాలిడేస్ లో కవర్ చేస్తామని చెబుతున్నారు.

# మరోమారు గెలుపు నాదే: నోముల భగత్




నాగార్జునసాగర్,నవంబర్11 రాష్ట్రంలో బీఆర్ఎస్ పా ర్టీకి తిరుగులేదని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఈసారి కూడా గెలుపు తనదేనని దీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ పాలనలోనే పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని తెలిపారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ ఫలం అందని ఇళ్లు లేదంటే అతిశయోక్తి కాదని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కావాలనే కొంత మందితో రోడ్‌రోలర్ గుర్తు వచ్చేలా నామినేషన్ వేయిస్తున్నారని, ఎవరెన్ని కుట్రలు చేసినా విజయం బీఆర్ఎస్‌దే అన్నారు.


# హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం



హైదరాబాద్, నవంబర్ 11 హైదరాబాద్ లోని రాజేంద్రనగర్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. సన్‌సిటీ వద్ద క్రాకర్స్ దుకాణంలో మంటలు చెలరేగాయి.

దీంతో పక్కనే ఉన్న దుర్గా భవాని ఫుడ్‌జోన్‌కూ మంటలు వ్యాపించడంతో అందులో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో మరో మూడు దుకాణాలు అగ్నికి ఆహుతయ్యాయి. కాగా, ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు. మంటలు భారీగా ఎగసి పడటంతో జనాలు భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని.. నాలుగు ÷ర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రమాద సమయంలో దుకాణాల్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

# జనసేనకు షాకిచ్చిన ఎలక్షన్ కమిషన్



హైదరాబాద్, నవంబర్ 11ః జనసేన పార్టీకి ఎలక్షన్ కమిషన్ షాక్ ఇచ్చింది. తెలంగాణ ఎన్నికల బరిలో నిలిచిన ఆ పార్టీకి గ్లాస్ గుర్తును కేటాయించలేదు. ఆ సింబల్ ను రిజర్వ్‌లో పెట్ట డంతో జనసేన అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో జనసేన పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. పార్టీ బలం ఉన్న 8 స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలిపింది. అభ్యర్థులంతా గ్లాస్ గుర్తుతో ప్రచారం షురూ చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో పవన్ కల్యాణ్ పార్టీ ఏం చేస్తుందనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నసేనకు తెలంగాణ రా ష్ట్రంలో గుర్తింపు లేకపోవడంతోనే సింబల్ ప్రాబ్లమ్ తలెత్తింది. జనసేన రాష్ట్రంలో కేవలం రిజిస్టర్డ్ పార్టీయే. గుర్తింపు పొందిన పార్టీ కావాలంటే గత ఎన్నికల్లో పోటీ చేయడంతో పాటు పోలైన ఓట్లలో నిర్ణీత శాతం ఓట్లు పొందాల్సి ఉంటుంది. నిబంధనలకు తగిన ఓట్ల శాతం పొందని కారణం గానే ఆ పార్టీకి గుర్తు దక్కలేదు. గ్లాస్ గుర్తు జనసేనకు దక్కని పరిస్థితిలో ఆ పార్టీ అభ్యర్థులను స్వతం త్రులుగా పరిగణిస్తారని చర్చ జరుగుతోంది. దీంతో జనసేన అభ్యర్థులకు ఒక్కొక్కరికి ఒక్కో గుర్తు కేటాయిస్తారా? తాత్కాలికంగా 8 మంది ఒకటే కోరుకుంటారా? అనేది తేలాల్సి ఉంది.

## కార్తిక మాసం వేళ శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు




హైదరాబాద్, నవంబర్ 11 పవిత్ర కార్తిక మాసాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని పుణ్యక్షేత్రాలకు భక్తుల సౌలభ్యం కోసం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు టీఎస్ఆర్టీసీ రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎ.శ్రీధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదలో అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటలలోని పంచారామ క్షేత్రాలకు బస్సులు ఏర్పాటు చేశారు. ప్రతి ఆదివారం, పౌర్ణమి ముందు రోజు సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి నగరానికి చేరుకుంటాయి. టిక్కెట్ ఛార్జీలు రాజధాని రూ.4 వేలు, సూపర్‌లగ్జరీ రూ.3200. దర్శనం, వసతి కోసం రూ.550 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక తెలంగాణలో వేములవాడ, కాళేశ్వరం, రామప్పగుడి, వెయ్యి స్తంభాల గుడి, పాలకుర్తి తదితర దక్కన్ పంచశైవ క్షేత్రాలకు బస్సులు నడుపుతున్నారు. ప్రతి ఆదివారం, కార్తిక పౌర్ణమి ముందురోజు మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి దర్శనం అనంతరం సోమవారం రాత్రికి నగరానికి చేరుకుంటాయి. టిక్కెట్ ఛార్జీలు రాజధాని రూ.2400, సూపర్‌లగ్జరీ రూ.1900, ఎక్స్‌ప్రెస్ రూ.1500గా నిర్ణయించారు.

# హైదరాబాద్‌లో డబుల్ చక్కర్లు

.. ఉచిత ప్రయాణం




హైదరాబాద్, నవంబర్ 11 హైదరాబాద్ రోడ్ల మీద మళ్లీ డబుల్ డెక్కర్ బస్సులు దర్శనమిస్తున్నాయి. కొద్ది రోజులుగా హుస్సేన్‌సాగర్ చుట్టూ మూడు ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బ స్సులు పరుగులు తీస్తున్నాయి. సందర్శకులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఈ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు. గతేడాది ఫిబ్రవరిలో హెచ్‌ఎండీఏ ఎంతో ప్రతిష్టాత్మకం గా ఈ బస్సులను కొనుగోలు చేసింది. ఒక్కో బస్సు రూ.2.5 కోట్ల చొప్పున 3 బస్సులను ప్రవేశపె ట్టారు. కానీ చాలాకాలం వరకు ఈ బస్సులు పార్కింగ్‌కే పరిమితమయ్యాయి. నగరంలో వీటిని అం దుబాటులోకి తెచ్చేందుకు పలు దఫాలుగా సర్వేలు నిర్వహించినప్పటికీ ఇప్పటి వరకు రూట్‌లను ఖరారు చేయలేదు. దీంతో పార్కింగ్‌కే పరిమితమైన ఈ బస్సులను ప్రస్తుతం సాగర్ చుట్టూ తిప్పుతున్నారు. సెక్రటేరియల్, అంబేద్కర్ విగ్రహం, అమరుల స్మారకం ఏర్పాటు తర్వాత నెక్లెస్ రోడ్డుకు వచ్చే సందర్శకుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. నగరవాసులే కాకుండా వివిధ రా ష్ట్రాలకు చెందిన పర్యాటకులు, విదేశీ పర్యాటకులు సైతం నెక్లెస్ రోడ్డు, ట్యాంక్‌బండ్, పరిసరాలను సందర్శించేందుకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో సాగర్ చుట్టూ ఉన్న అన్ని ప్రాం తాలను సందర్శించేందుకు ఈ డబుల్ డెక్కర్ బస్సులు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయి.

ప్రస్తుతం సాగర్ చుట్టూ మూడు బస్సులు కూడా తిరుగుతున్నాయి. సంజీవయ్యపార్కు, థ్రిల్‌సిటీ, లేక్‌ఫ్రంట్ పార్కు, జలవిహార్, నీరాకేఫ్, పీపుల్స్‌ఎ÷-లాజా, ఇందిరాగాంధీ, పీవీల విగ్రహాలు, అంబే ద్కర్ 125 అడుగుల విగ్రహం తదితర ప్రాంతాలను సందర్శించిన అనంతరం సెక్రటేరియట్‌కు వెళ్లవచ్చు. అక్కడి బస్సు దిగి కొద్ది సేపు అమరుల స్మారకాన్ని సందర్శించి తిరిగి బస్సుల్లోనే ట్యాంక్‌బండ్ వైపు వెళ్లవచ్చు. అనంతరం ఈ డబుల్ డెక్కర్ బస్సులు ట్యాంక్‌బండ్ మీదుగా తిరిగి సంజీవయ్య పార్కు వరకు చేరుకొంటాయి. బస్సు మొదటి అంతస్తులో కూర్చొని ఈ రూట్‌లో ప్రయాణం చేయడం గొప్ప అనుభూతినిస్తుంది. ప్రతి రతి రోజు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు డబుల్ డెక్కర్ బస్సుల్లో సాగర్ చుట్టూ విహరించవచ్చు. సాయంత్రం 5 గంటల నుంచే ఎక్కువ మంది ప్రయాణికులు డబుల్ డెక్కర్ సేవలను వినియోగించుకుంటున్నట్లు నిర్వా హకులు తెలిపారు. మరోవైపు శని, ఆదివారాలు, ఇతర సెలవు రోజుల్లోనూ డబుల్ డెక్కర్‌లకు డిమాండ్ కనిపిస్తోంది.

# హర్యానాలో ఘోర రోడ్డుప్రమాదం

న్యూఢిల్లీ, నవంబర్ 11 హర్యానాలోని గురుగ్రామ్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. శుక్రవారం రాత్రి ఢిల్లీ–జైపూర్ జాతీయ రహదారిపై వెళ్తున్న కారు, పికప్ వ్యాన్‌ను ఆయిల్ ట్యాం కర్ ఢీకొట్టింది. దీంతో ట్యాంకర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ క్రమంలో మూడు వాహ నాలు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో నలుగురు మరణించారు. సమాచారం అందుకున్న పోలీసు లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వేగంగా దూసుకొచ్చిన ట్యాంకర్.. మొ దట కారును ఢీకొట్టిందని అంతటితో ఆగకుండా పికప్ వ్యాన్‌పైకి దూసుకెళ్లిందని పోలీసులు తెలిపారు. దీంతో వ్యాన్ డ్రైవర్ అక్కడికక్కడే మరణించారని వెల్లడించారు. ప్రమాదం అనంతరం ట్యాంక ర్ డ్రైవర్ అక్కడి నుంచి పారిపోయాడని చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదుచేశామని, ట్యాంకర్ డ్రైవర్ కోసం గాలిస్తున్నామని తెలిపారు.

# త్వరలో మహారాష్ట్ర సీఎంగా అజిత్ పవార్!



ముంబై, నవంబర్ 11 మహారాష్ట్ర మంత్రి, ఎన్సీపీ నేత ధర్మారావు బాబా అత్రాం సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ నేత అజిత్ పవార్ ముఖ్యమంత్రి అవుతారని తాను గతంలో చెప్పానని, ఇది త్వరలో జరగబోతున్నదని చెప్పారు. అజిత్‌కు డెంగ్యూ వ్యాధి సోకిం దని, ఆయన విస్తృతంగా ప్రచారం చేసి ఉంటే, నవంబరు 5న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మరిన్ని ఎక్కు వ స్థానాలు ఎన్సీపీకి లభించి ఉండేవని చెప్పారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ బలోపేతమైందని పేర్కొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆదర్శాలకు అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన జగనన్న...

## ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.





నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11. జనవాహిని న్యూస్.

నంద్యాల పట్టణంలోని ఆర్ఏ ఆర్ఎస్ నందు నేడు భారత రత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి మరియు మైనార్టీల సంక్షేమ మరియు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలాన అబుల్ కలాం చిత్రపటానికి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. స్వతంత్ర భారతదేశానికి మొదటి విద్యా మంత్రిగా పనిచేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 11 న జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది.

అనంతరం ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యాశాఖ మంత్రిగా పనిచేసి తన జీవితకాలంలో విద్యారంగానికి చేసిన కృషిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. వారు విద్యా రంగములో చేసిన సేవలు ఎనలేనివని ప్రశంసించారు. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో, ఆజాద్ గ్రామీణ పేదలు మరియు బాలికలకు విద్య, వయోజన అక్షరాస్యత, 14 ఏళ్లలోపు పిల్లలందరికీ ఉచిత, తప్పనిసరి, సార్వత్రిక ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య , వృత్తిపరమైన శిక్షణ తోసహా వివిధ రంగాలపై అబుల్ కలాం ఆజాద్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. అలాగే మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య కు పెద్ద పీట వేస్తూ విద్యారంగంలో విప్లాత్మకమైన మార్పులు తీసుకురావడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా నంద్యాలలో 18 మున్సిపల్ పాఠశాలలను నాడు నేడు కార్యక్రమాల ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా, పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసిన ఘనత వైయస్ఆర్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసి వారి జీవితాలను మార్చిన వ్యక్తి జగనన్న అని తెలిపారు. అమ్మ ఒడి ద్వారా 15వేల రూపాయలు అందిస్తూ, పేద కుటుంబలకు చెందిన పిల్లలను చదివించుకోవడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 470 కోట్ల రూపాయలతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడమే కాకుండా మొదటి సంవత్సరం క్లాసులను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. నంద్యాలలో ఇంత అభివృద్ధి జరుగుతుంటే కొందరికి మాత్రం కనపడలేదని, వారు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఎవరు ఏమనుకున్నా నంద్యాలలో అభివృద్ధి పనుల గురించి ప్రజలందరికీ తెలుసు న్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆదర్శం తోనే జగనన్న విద్యావ్యవస్థలో మార్పులు చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీసా, మాజీ ఉర్దూ అకాడమీ చైర్మన్ డా.నౌమాన్, డిఆర్ఒ పుల్లయ్య, డిసిహెచ్ డా. జఫ్రుల్లా, నంద్యాల మూడవ పట్టణ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్ చంద్రశేఖర్, ఎంఈఓ బ్రహ్మం,సాయిరాం రెడ్డి మరియు విద్యా శాఖ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారం లోకి రాగానే హుస్నాబాద్ లో ఆటో నగర్ ఏర్పాటు చేస్తాం.

## హుస్నాబాద్ మెకానిక్ లు పార్టీ లో చేరిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్.

(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే హుస్నాబాద్ లో ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. హుస్నాబాద్ టౌన్ లోని మెకానిక్ లు, ఎలక్ట్రీషియన్ లు మేకల వీరన్న ఆధ్వర్యం లో పొన్నం ప్రభాకర్ సమక్షం లో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల వారికి సరైన న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ పై ఉన్న విశ్వాసం తో పార్టీ లో చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న హుస్నాబాద్ టౌన్ లోని మెకానిక్ లు, ఎలక్ట్రీషియన్ లకు హృదయ పూర్వక స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా స్వామ్య యుతంగా, అందరి ఆకాంక్షలను నెరవేరుస్తుందని అన్నారు. బీఆర్ఎస్ కు కుటుంబ పాలనే తప్ప, ఉపాధి కల్పించలేని పరిస్థితిలో ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే హుస్నాబాద్ పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటు చేసి మెకానిక్ లకు ఉపాధి కల్పిస్తామని పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# కదిలింది దండోరా

-ఛలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మాదిగల మరియు ఉప కులాల విశ్వరూప మహాసభ

-ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ జరిగితేనే సామాజిక న్యాయం జరుగుతుంది..

-బషీరాబాద్ మండలం నుంచి అధిక సంఖ్యలో బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

-ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధికార ప్రతినిధి ప్రవిన్ మాదిగ



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ 11:

శనివారం బషీరాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహంకి పూలమాల వేసి మాదిగ విశ్వరూపం మహాసభకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు బి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బషీరాబాద్ మండల%శీ% లో ప్రతి గ్రామం నుంచి మాదిగ మరియు ఉప కులాలు నవంబర్ 11 న మాదిగ విశ్వరూపం మహాసభకు భారీ ఎత్తున బయలుదేరిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వివిధ సంఘాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ హైదరాబాదులో జరుగుతున్న విశ్వరూపం మహాసభకు బయలుదేరిన మాదిగ మరియు ఉపకులాల నాయకులు కిష్టప్ప మాదిగ శేఖర్ మాదిగ జి బసంత్ మాదిగ శ్రీశైలం మాదిగ లక్ష్మప్ప మాదిగ నర్సింలు మాదిగ గోపాల్ మాదిగ వెంకటప్ప మాదిగ బొనప్ప మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ కు నివాళులర్పించిన లయన్స్ క్లబ్..



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11. జనవాహిని న్యూస్.శనివారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో భారతదేశ మొట్టమొదటి విద్యా మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ దేశంలో స్వాతంత్రం వచ్చిన తరువాత విద్యా వ్యాప్తికి విశేష కృషి చేసిన వ్యక్తి అని ఐఐటీలు, సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలిత కళల అకాడమీ, యు జి సి వంటి సంస్థలను ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు. ఈ సంవత్సరం విద్యా దినోత్సవ ప్రత్యేక నినాదం ఎంబ్రేస్ ఇన్నోవేషన్స్ లో భాగంగా సృజనాత్మక, అభ్యుదయ బోధనా పద్ధతులకు ప్రాధాన్యత విద్యా విధానంలో ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పీవీ సుధాకర్ రెడ్డి సోమేశుల నాగరాజు జోన్ చైర్మన్ చందా చంద్రమోహన్ సీనియర్ సభ్యులు ఎంపీ వి రమణయ్య, చింతమాని లాలి స్వామి, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# బిబిఆర్ఎస్ యువజన, సోషల్ మీడియా విభాగం ఆధ్వర్యంలో సీతారాంపూర్ లో ఇంటింటి ప్రచారం

## యువ నాయకులు చిట్టెల మహేష్



(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు బిలిచిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో భారత రాష్ట్ర సమితి యువజన విభాగం అధ్యక్షులు చిట్టెల మహేష్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు బొట్ల రవీందర్, గ్రామశాఖ అధ్యక్షులు శ్యామకూర సంపత్ రెడ్డి తో

కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ గడపకి సంక్షేమ పథకాల్ని వివరిస్తు ప్రభుత్వం చేసిన అభివృద్ధి ని వివరిస్తూ కారు గుర్తు పైన ఓటు వేయాలని ఓటర్లని అభ్యర్థించారు.

# బషీరాబాద్ మండలం నుండి కాంగ్రెస్ యువజన నాయకులు బిఆర్ఎస్ లో చేరిక

## సంఖ్యలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి కి మద్దతుగా యువకులు

-పైలెట్ విజయం ఖాయం- సమస్యలు తీర్చే బాధ్యత నాది

-హామీ ఇచ్చిన రోహిత్ రెడ్డి





జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి నవంబర్ ??భారీ తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మరియు మల్కాన్ గిరి గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. బషీరాబాద్ టాకితండా రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో పలువురు చేరికైయ్యారు. బషీరాబాద్ మండలం అంతా ఏకమై పైలెట్ విజయానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం మాట నిలబెట్టుకున్న ఏకైక నాయకుడు రోహిత్ రెడ్డి అని పేర్కొన్నారు. పిలిస్తే పలికే నాయకుడే రోహిత్ రెడ్డి అని, పూర్తి మద్దతు రోహిత్ రెడ్డి కే ఇస్తామని వెల్లడించారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు..!




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11. జనవాహిని న్యూస్.

స్థానిక నంద్యాల పట్టణంలోని "శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు ఘనంగా నిర్వహించిన ధన్వంతరి జయంతి వేడుకలు.శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత త్యాగరాజస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి

ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు వారి శ్రీమతి ఊడుమాల్పురం మళ్ళుగాళ్ల విజయలక్ష్మి నంద్యాల శ్రీశైల దేవస్థానం పాలకమండలి సభ్యురాలు వారి ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి సందర్భంగా ధన్వంతరి స్వామికి అభిషేకం, హెూమ కార్యక్రమం మరియు ఆయుర్వేద వైద్యులకు, వాయిద్యకారులకు మరియు పెద్దలకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అటవీ అమరవీరుల దినోత్సవం..!



నంద్యాల ప్రతినిధి. జనవాహిని న్యూస్. నంద్యాలలోని అటవీ శాఖ జిల్లా ప్రధాన కార్యాలయంలో డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్ కుమార్, ఐఎఫ్ఎస్సి వారి ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. అనంతరం డీఎఫ్వో, అటవీ ఉద్యోగులు, సిబ్బంది అమరవీరుల స్తూపానికి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా డీఎఫ్వో మాట్లాడుతూ అడవితల్లి రక్షణకోసం అనేక మంది ప్రాణాలు అర్పించారని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళుతూ మనమందరం పనిచేసినపుడే వారి ఆత్మకు శాంతి చేకూరుతుందని జిల్లా అటవీశాఖ అధికారి వినీత్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నెల లోపు గౌరవెళ్ళి ప్రాజెక్టు భూ నిర్వాసితులకు సరైన న్యాయం చేస్తాం

- (హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు )
- పొన్నం తో కన్నీటి పర్యమైంతమైన తెనుగు పల్లి గ్రామ భూ నిర్వాసితులు
- మమ్మల్ని అరిగోసపెట్టిన బీఆర్ఎస్ ను గద్దె దించుతాం
- పొన్నం ప్రభాకర్ తో గౌర వెల్లి భూ నిర్వాసితులు



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే న్యాయం చేస్తామని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎస్ పోతారం సమీపంలో నివాసం ఏర్పరచుకున్న గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితులు తెనుగుపల్లి గ్రామస్తులను పొన్నం శనివారం కలుసుకున్నారు. పొన్నం కనపడగానే గౌరవెళ్ళి ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన తెనుగు పల్లె గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గౌరవేళ్ళి ప్రాజెక్టు భూ నిర్వాసితులు వారికి సరైన న్యాయం జరగలేదని ఉద్యమాలు చేస్తే, ఆడా, మగా తేడా లేకుండా వందలాది మంది పోలీసుల తో దాడి చేయించి, సంకెళ్లు వేసి జైలుకు పంపించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వంది అని అన్నారు. అధికారంలోకి వచ్చి పదేళ్లు గడిచినా... గౌరవెల్లి ప్రాజెక్టు ను పూర్తిచేయని అసమర్థత ప్రభుత్వం, మళ్ళీ అధికారం ఇప్పించండి, ప్రాజెక్టును పూర్తి చేస్తామండడం హాస్యాస్పదమని పొన్నం అన్నారు. 2014 లో గౌరవెల్లి ప్రాజెక్టును కుర్చీ వేసుకుని పూర్తి చేస్తానన్న కేసీఆర్ మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. భూ నిర్వాసితులతో చర్చించి సమన్వయం తో సమస్యలు పరిష్కరించే అవకాశం ఉన్నా... స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్ల ప్రాజెక్టు జాప్యం అయ్యిందని చెప్పారు. ప్రాజెక్టు పూర్తి పూర్తికావడానికి జాప్యం అవుతుందన్న విషయంలో రైతుల పక్ష పాతి అయిన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారు మంత్రి హరీష్ రావు ను కలిసి ఆయన దృష్టికి భూ నిర్వాసితుల సమస్యను తీసుకెళ్లినట్లు ప్రభాకర్ తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించినా, కాంగ్రెస్ పార్టీ వారికి పేరు వస్తుందనుకున్న స్థానిక ఎమ్మెల్యే సమస్యను జటిలం చేసి, భూ నిర్వాసితుల పై కేసులు పెట్టించాడని పొన్నం అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాం లో 70 శాతం పనులు పూర్తి చేశారని, ఈ పదేళ్ల లో గౌరవెల్లి ప్రాజెక్టు పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేయలేక పోయిందన్నారు. మా బతుకుల్ని ఆగం జేసిన్రు... మా పిల్లలు చెట్టుకొకరు, పుట్టకొకరు అయ్యింద్రు. తేనుగుపల్లి గ్రామ భూ నిర్వాసితులను పొన్నం కలవగానే ఓ అమ్మ కన్నీరు పెట్టుకుంది. నా కొడుకులు చెట్టుకొకలు, పుట్టకొ క్కలయ్యారని బోరున ఏడ్చింది. రెండవ సారి తనను గెలిపిస్తే సరైన న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఇచ్చిన హామీని తుంగలో తొక్కారని పొన్నం తో చెప్పుకుంది. మమ్మల్ని అరి గోస పెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపి, పొన్నం ను గెలిపించుకుంటామని అన్నారు.

# సినిమాలకు దూరంగా చంద్రమోహన్ కుమార్తెలు




హైదరాబాద్,నవంబర్11 సినిమా పరిశ్రమలో వారసులకు కొదువేలేదు. ఎంతో మంది నటులు తమ వారసులను వెండి తెరకు పరిచయం చేశారు. ఒక్కో ఫ్యామిలీ ఐదారుగురు ప్రస్తుతం సినిమాల్లో నటిస్తున్నారు. అయితే 175 సినిమాల్లో హీరోగా, మొత్తంగా 900కుపైగా చిత్రాల్లో నటించిన చంద్రమోహన్ మాత్రం తన వారసులను సినీ పరిశ్రమకు పరిచయం చేయలేదు. ఆయన కుటుంబం నుంచి ఒక్కరు కూడా సినిమాల్లోకి రాలేదు. ఎందుకంటే..చంద్రమోహన్‌కు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారు చూడటానికి చక్కగా అందంగా ఉంటారు. అయినా వారిపై సినిమా ప్రభావం పడకుండా పెంచానని ఓ ఇంటర్వ్యూ సందర్భంగా చెప్పారు. వాళ్లను చిన్నప్పుడు చూసిన నటి భానుమతి.. ఇద్దరూ చాలా అందంగా ఉన్నారు, బాల నటులుగా పరియం చేద్దామని తనని అడిగారని, కానీ తాను తిరస్కరించానని తెలిపారు. వాళ్లకు సినిమా షూటింగ్ చూపిస్తే మళ్లీ ఎప్పుడు తీసుకెళ్తావని అడుగుతారని భయం వేదని.. అందుకే ఎప్పుడూ తీసుకెళ్లలేదన్నారు. ఇద్దరూ చదువుల్లో రానించారని, గోల్డ్ మెడల్స్ కూడా అందుకున్నారని వెల్లడించారు.
ఇంతకీ ఆయన కూతుర్ల పేర్లేంటో తెలుసా.. మధుర మీనాక్షి, మాధవి. మీనాక్షి సైకాలజిస్టుగా అమెరికాలో స్థిరపడ్డారు. రెండో కుమార్తె మాధవి చెన్నైలో వైద్యవృత్తిలో సేవలందిస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డు సచివాలయాల ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆత్మీయ సర్వసభ్య సమావేశం..






నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11. జనవాహిని న్యూస్.ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డు సచివాలయాల ఎంప్లాయిస్ అసోసియేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆత్మీయ సర్వసభ్య సమావేశం ఈ రోజు నవంబర్ 11న కర్నూలు పట్టణం లోని %ు+ఎ% కళాక్షేత్రం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ సచివాలయ ఉద్యోగుల సమస్యలను చర్చించడం జరిగింది. వార్డు శానిటేషన్ సెక్రటరీలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు, వారి పనివేళలో మార్పులు, క్లాప్ యూజర్ చార్జీల వాసుళ్ళ చేయు విధానంలో మార్పులు మొదలైన వాటిపై చర్చించడం జరిగింది. ఏఎన్ఎంలు, వార్డు హెల్త్ సెక్రటరీ ఎదుర్కొన్నటువంటి సమస్యలు, వారిని గ్రేడ్3 నుండి గ్రేడు 2 ఏఎన్ఎం గా ప్రమోషన్ ఇవ్వడం
వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీల యొక్క సమస్యలు పంచాయతీ సెక్రెటరీ గ్రేడ్ పై వారికి డిడిఓ అధికారాలు కల్పించుట, సచివాలయాల ఉద్యోగులందరికీ సరియైన ప్రమోషన్ ఛానల్ కల్పించుట, సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొన్నటువంటి సమస్యలు,వివిధ రకాల అప్ ల నిర్వహణలో ఉన్నటువంటి ఇబ్బందులు సచివాలయ వ్యవస్థ ఏర్పడినటువంటి ఇప్పటివరకు 010 ద్వారా మనకు జీతాలు చెల్లించడం నుండి మనకు ఈరోజు అందరు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పూర్తిస్థాయిలో జీతాలు అందే వరకు మన గ్రామ వార్డు సచివాలయ అసోసియేషన్ ద్వారా సాధించిన విజయాలు మొదలైనవి చర్చించడం జరిగింది. అదేవిధంగా సచివాలయం సమస్యలపై చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి గారు వినతి పత్రాలు స్వీకరించడం జరిగింది. నంద్యాల పట్టణంలో కలిసిన గ్రామ సచివాలయం ఉద్యోగుల సమస్యలు,ఇంకా ప్రోబిషన్ పూర్తికాని నంద్యాల వార్డు సచివాలయ ఉద్యోగుల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా ఏపీజిఈఎఫ్ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామాలు సచివాలయ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి, ఏపీజిడబ్ల్యుఎస్ ఈఏ జనరల్ సెక్రెటరీ అంకమ్మ రావు, కర్నూలు నగర మేయర్ బివై రామయ్య మరియు పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఏపీజిడబ్ల్యుఎస్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సభ్యులు అయినటువంటి కిషోర్, హరీష్, రవికుమార్ ఏపీజిఈఎఫ్ రాష్ట్రస్థాయి కార్యవర్గ సభ్యులు, జిల్లాస్థాయి కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.
కర్నూలు మరియు నంద్యాల గ్రామ వార్డు సచివాలయ అసోసియేషన్ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. నంద్యాల జిల్లా కార్యవర్గ కమిటీ నుండి
జిల్లా ప్రెసిడెంట్ జయవర్ధన్ రెడ్డి ,
జనరల్ సెక్రెటరీ మున్వర్,
వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట సుధాకర్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మాక్బుల్ హుస్సేన్
వైస్ ప్రెసిడెంట్ గోపీనాథ్
ఇతర కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ రెడ్డి,రాజు,సి శ్రీనివాసులు, వై శ్రీనివాస్, గౌస్ , షఫీ మొదలగు వారు పాల్గొన్నారు.


# దేశిని చిన మల్లయ ఆశయాలను కొనసాగిస్తాం

**- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్**



(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు )దేశిని చిన మల్లయ్య ఆశయాలను కొనసాగిస్తామని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిన మల్లయ్య వర్ధంతి సందర్భంగా చిగురు మామిడి మండలం బొమ్మనపల్లి లో మల్లయ్య విగ్రహానికి పూలమాలల వేసి నివాళులు అర్పించిన అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. దేశిని చిన మల్లయ్య ఈ ప్రాంతానికే కాకుండా, యావత్ తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మల్లయ్య కీలక పాత్ర పోషించారని అన్నారు. నిరాడంబరంగా జీవనం సాగించి సిపిఐ పార్టీ కి చిన్న మల్లయ్య విశిష్ట సేవలు అందించారని పొన్నం అన్నారు. దేశిని చిన్న మల్లయ్య మృతి చెందినప్పుడు ముఖ్యమంత్రి కెసిఆర్ దగ్గరలో ఉన్నా కూడా అంత్యక్రియలకు హాజరు కాకపోవడమే కాక, కనీసం సంతాపం కూడా ప్రకటించలేదని అన్నారు. దేశిని చిన్న మల్లయ్య పేరు మీదుగా ప్రభుత్వం ఒక పథకం ప్రవేశ పెట్టీ ఈ ప్రాంతానికి సేవలందించాల్సి ఉండేది అని అన్నారు. దేశిని చిన్న మల్లయ్య వారసుడిగా తన ఆశయాలను కొనసాగిస్తానని పొన్నం అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు లింగ మూర్తి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిత్తారి రవి, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, గౌడ సంఘనాయకులు, దేషిని చిన మల్లయ్య అభిమానులు, కాంగ్రెస్, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నా మార్కెట్ ప్రసాద్ దంపతులు..




నంద్యాల ప్రతినిధి. నవంబర్ 11. జనవాహిని న్యూస్.ఆశ్వయుజ మాసం ధన త్రయోదశి, మాస శివరాత్రి పురస్కరించుకుని ఉమ్మడి కర్నూలు జిల్లా, బేతంచెర్ల మండలం,
ఆర్.ఎస్ రంగాపురం లో గల ప్రముఖ వైష్ణవ క్షేత్రం గా విరాజిల్లుతున్న శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి వారిని మార్కెట్ ప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు.

# చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హెల్త్వెల్నెస్ కేంద్రాలను సందర్శించిన జిల్లా వైద్య అధికారి డా.లలిత దేవి







(హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు )చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చిగురుమామిడిలోని ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మొదటగా చిన్న ముల్కనురు ఆరోగ్య ఉప కేంద్రంలోనిగర్భిణీ స్త్రీలను పరీక్షించి,పలు రిజిస్టర్ లను పరీక్షించారు. గర్భిణీ స్త్రీల నమోదు, గర్భిణీ స్త్రీల చెకప్ చేయించాలని, సాధారణ కాన్పుల పట్ల గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని,ప్రభుత్వ హాస్పిటల్లో ప్రసవాలను పెంచాలని వివరించారు.చిగురుమామిడి గ్రామ పంచాయతీలో బాలింతలు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం పట్ల అవాహన కల్పించారు.తర్వాత బొమ్మనపల్లి లోని ఆరోగ్య ఉప కేంద్రంలో అసంక్రమిత వ్యాధుల గురించి జరుగుతున్న వైద్య శిబిరాన్ని సందర్శించి, ప్రతి రోజు బీపీ, షుగర్ మాత్రలను వాడుకోవాలని,మీకు కావలసిన పరీక్షలు ఆరోగ్య ఉప కేంద్రం మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, మద్యపానం, అంబార్,గుట్కా,ధూమపానం వంటి అలవాట్లను మార్చుకోవాలనీ, ప్రతి రోజూ విధిగా వ్యాయామ0,యోగ చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైధ్యాధికరి డా. ధర్మ నాయక్, పల్లే ధవాఖన వైద్యులు డా. కార్తిక్, డా. మాధురి,డీపీవో రవీందర్,హెచ్ఈ ఓ బాలయ్య,నిసీడీ కోఆర్డినేటర్ పోచయ్య, శ్రీనివాస్,సూపర్వైజర్ హజిబాబా, పద్మ,లు, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు..

# సంపాదకీయం

## ఇక తెలంగాణలో హోరాహోరీ పోరు !

తెలంగాణలో నామినేషన్ల ఘట్టం ముగిసింది. ఇక ప్రచారం మాత్రమే మిగిలింది. ఇప్పటికే అన్ని పార్టీలో ప్రచారంలో దూసుకుపోతున్నాయి. అన్ని పార్టీల్లోనూ అటుఇటు దూకుడులు అగియిపోయాయి. ఇంకా కొన్నిచోట్ల కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఎటుదూకినా టిక్కెట్ వచ్చేది లేదు. అయితే ప్రత్యర్థిని దెబ్బ తీసేందుకు చేరికలకు ఇప్పటికీ ప్రాధాన్యం ఇవ్వబోతున్నారు. ఈ విషయంలో అధికార బిఆర్ఎస్ ముందు వరసలో ఉంది. ఎదుటి పార్టీని దెబ్బతీయడమే లక్ష్యంగా ఇలాంటి ఎత్తులు వేస్తున్నారు. పరస్పర విమర్శల తో ప్రచారాన్ని వేడెక్కించబోతున్నాయి. తెలంగాణలో గెలుపెవరిదన్నది పక్కన పెడితే గతంలో ఎప్పుడూ లేనంతగా గెలుపు కోసం మోరాహోరీ పోరు జరుగబోతున్నది. ముక్కోణపు పోటీ మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. అన్ని నియోజకవర్గాల్లో బిఎస్పీ పోటీకి దిగినా దాని ప్రభావం ఎలా ఉంటుందని ఇప్పుడే చెప్పలేం. ఎన్నికల ఫలితాల తరవాత ఆ పార్టీ ప్రభావం ఏమేరకు ఉందని మాత్రమే విశ్లేషించగలం. ఇకపోతే తెలంగాణను బంగారు తునకగా మార్చామని, ప్రకటించుకున్న బిఆర్ఎస్..దశాబ్దకాలంగా అధికారంలో ఉంటూ..కుటుంబ పాలన కొనసాగిస్తోంది. కెసిఆర్ కుటుంబంలోని వారికే అధికారం దగ్గరగా ఉంది. ఇప్పుడు గడీల పాలనకు.. తెలంగాణ ఆత్మగౌరవానికి అంటూ ప్రచారాలు మొదలయ్యాయి. ఇకపోతే తెలంగాణ సెంటింమెంట్‌కు ఈ ఎన్నికల్లో స్థానం లేదు. దానిని ఉపయోగించుకునే అర్హతను కూడా కెసిఆర్ కోల్పోయా రు. ఆయన తెలంగాణ సెంటిమెంట్‌ను ప్రయోగించినా పట్టించుకునే స్థితిలో ప్రజలు లేరు. తెలంగాణ వ్యతిరేకులంతా ఏకమయ్యారన్న వాదనను కూడా ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదు. మొత్తంగా ఈ పదేళ్ల అంటే రెండు టర్మ్‌ల కెసిఆర్ పాలనకు ఇదో పరీక్ష . బిఆర్ఎస్ పాలన ఎలా ఉందన్నది ప్రజలు తేల్చ బోతున్నారు. డబ్బులు కూడా విపరీతంగా వెదజల్లి ఎన్నికల్లో గెలవాలన్న ప్రయత్నాలు కూడా ఉన్నాయి. అలాగే గెలుపు గుర్రాల ఎంపిక లక్ష్యంగా అన్ని పార్టీలు బాగానే కసరత్తు చేశాయని చెప్పుకుం టున్నాయి.



ఇందుకోసం ఆశావహుల పనితీరు, బలాబలాలు, సామాజిక సమీకరణాలను బేరీజు వేసుకుని టిక్కెట్లు కేటాయించినట్లు ప్రకటించు కున్నాయి. ఈ ఎన్నికల్లోనూ ప్రధాన పార్టీలు విజయమే లక్ష్యంగా మార్పు మంత్రం పఠించి పలువురు అభ్యర్థులను మార్చాయి. మొత్తంగా 119 నియోజకవర్గాల్లో ఎవరెవరు ఏ పార్టీ నుంచి పోటీ చేస్తున్నారనే విషయం అసెంబ్లీ ఎన్నికల పోటీ ముఖచిత్రం స్పష్టమైంది. తెలంగాణ ఏర్పడ్డ తరవాత వరుసగా ఇప్పుడు మూడోసారి అసెంబ్లీ జరుగుతున్న ఎన్నికలు జరుగ బోతున్నాయి. మూడు పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లు పోటీ నెలకొంది. రాష్ట్రం ఏర్పడ్డాక వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్... మళ్లీగెలిచి హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో ఉంది. టిఆర్ఎస్ జాతీయ పార్టీగా ప్రకటిం చుకున్న తర్వాత బీఆర్ఎస్‌కు ఇదే తొలి పోటీ కావడం గుర్తించాలి. అలాగే బిఆర్ఎస్‌గా ప్రకటించాక కూడా ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా బిఆర్ఎస్ పోటీ చేయలేదు. కర్నాటక ఎన్నికల్లో పోటీ లేదు. అలాగే ఇప్పుడు తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలకు కూడా పార్టీ దూరంగా ఉంది. మరోవైపు కర్నాటకలో గెలిచిన జోష్‌లో ఉన్న కాంగ్రెస్.. ఈసారి వినూత్నంగా అడుగులేస్తోంది. ఆరు గ్యారెంటీలను ప్రకటించింది. మైనార్టీ డిక్లరేషన్ ప్రకటించింది.

కర్నాటక సిఎం సిద్దరమాయ్య సమక్షంలో కెసిఆర్ పోటీ చేస్తున్న కామారెడ్డి వేదికగా బిసి డిక్లరేషన్ కూడా ప్రకటించింది. తెలంగాణ ఇచ్చిన తమకు ఒక అవకాశం ఇవ్వాలంటూనే.. ఆరు గ్యారంటీలతో పాటు డిక్లరేషన్లను ప్రజల ముందుంచింది. రెండేండ్లుగా తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టిన బీజేపీ.. ఈసారి బీసీని సీఎం చేస్తామనే నినాదంతో అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగింది. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి పొత్తుల తీరు కూడా మారింది. బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు

ఫ్రెండ్లీగా బరిలోకి దిగాయి. ఎంఐఎంతో తమకు స్నేహపూర్వక పోటీ ఉంటుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుగానే ప్రకటించారు. గత ఎన్నికల్లో టీడీపీ, సీపీఐ, టీజేఎస్ తో పొత్తు పెట్టుకొని మహాకూటమిగా బరి లోకి దిగిన కాంగ్రెస్.. ఈసారి సీపీఐతో కలిసి పోటీ చేస్తున్నది. పొత్తులో భాగంగా కొత్తగూడెం సీటును సీపీఐ కి కేటాయించింది. కాంగ్రెస్ తో కలిసి పోటీ చేయాలనుకున్న సీపీఎం.. సీట్ల సర్దుబాటు కురదక పోవడంతో ఒంటరిగానే పోటీకి దిగింది. 19 చోట్ల తమ అభ్యర్థులకు టికెట్లు ఇచ్చింది. టీజేఎస్, వైఎస్సార్ టీపీ ఈసారి ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. కేసీఆర్ సర్కారును ఓడగొట్టడం లక్ష్యంగా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించాయి. బీజేపీ ఈసారి జనసేనతో పొత్తు కుదుర్చుకుని 8 సీట్లలో పోటీకి దిగింది. అనూహ్యంగా ప్రవీణ్ కుమార్ నేతృత్వంలోని బీఎస్పీ ఈసారి రాష్ట్రమంతటా పోటీ చేస్తున్నది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సిర్పూర్ నుంచి బరిలో నిలిచారు. ఎంఐఎం తమకున్న ఏడు సిట్టింగ్‌స్థానాలతో పాటు మొత్తం 9 చోట్ల అభ్యర్థులను బరిలోకి దింపింది. మొత్తంగా ఇదీ ఎన్నికల్లో పోటీ పరిస్థితి.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రెండుసార్లు అధికారంలోకి వచ్చిన భారాస హ్యాట్రిక్ సాధించడానికి కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్, భాజపా కూడా గతంతో పోలిస్తే సీట్ల కేటాయింపునకు ఈసారి విస్తృతంగా కసరత్తు చేశాయి.

అంతర్గత సర్వేలను నిర్వహించాయి. వాటి ఆధారంగా గెలిచే అవకాశాలు, గట్టి పోటీ ఇచ్చే సత్తా ఉన్న వారిపై నమ్మకంతో కేటాయింపులు జరిపాయి. మొత్తంగా అభ్యర్థులు ఎలా ఉన్నా..ఇక అధికార బిఆర్ఎస్‌కు పరీక్షా సమయం ఇది. దీనిలో నెగ్గడానికి నేరుగా ప్రజలు అంతసులువుగా ఓటేస్తారన్న అవకాశం లేదు. తమ విధానాలు మార్చుకోకుండా తాయిలాలు ప్రకటించినా విశ్వసించడం లేదు. మొత్తంగా అటు, బిజెపి, ఇటు కాంగ్రెస్ బిఆర్ఎస్ విజయావకాశాలకు గండి కొట్టడం ఖాయం. పోటీకూడా హోరాహోరీగా ఉంటుందని ఇప్పటికే జరుగుతున్న ప్రచారంతో స్పష్టం అయ్యింది.

# కాంగ్రెస్ పార్టీకి చావోరేవో

**వ్యూహాత్మకంగా అభ్యర్థుల ఎంపిక**

**గెలుపు లక్ష్యంగా పథకాల ప్రకటన**

**అన్ని పార్టీల్లోనూ అభ్యర్థుల ఎంపికలో మార్పులు**



హైదరాబాద్,నవంబర్11 కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలు చావోరేవో కావడంతో చాల వ్యూహాత్మ కంగా అడుగులు వేస్తోంది. కర్నాటకలో గెలుపుతో కాంగ్రెస్ అధిష్టానం కూడా తెలంగాణపై ఫోకస్ పెట్టింది.

రాహుల్, ప్రియాంకలు ప్రరచారంలోకి దిగారు. కర్నాటక సిఎం సిద్దరామయ్య, డిప్యూటి సిఎం డికె శివకుమార్‌లు కూడా ప్రచారంలోకి దిగారు. మరికొందరు నాయకులు ప్రచారంలో పాల్గొనబోతున్నారు. ఇప్పటికే బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపింది. పార్టీనుంచి వెళ్లిపోయే వారిని పట్టించుకోలేదు. కాచివడపోసి నట్లుగానే అభ్యర్థులను రంగంలోకి దింపినట్లు పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి ప్రకటించారు. గెలుపే లక్ష్యమని అన్నారు. సంప్రదాయానికి భిన్నంగా కాంగ్రెస్ పార్టీ ఈసారి దాదాపు 50 మంది అభ్యర్థులను మార్చింది. అధికారంలోకి రావాలన్న తపనతో పకడ్బందీ కసరత్తు చేపట్టింది. దరఖాస్తులను ఆహ్వానించి రాష్ట్ర, జాతీయస్థాయిలో వడబోసి బలమైన అభ్యర్థులను ఎంపిక చేసింది. గీతారెడ్డి, జానారెడ్డి వంటి సీనియర్లు స్వచ్ఛందంగా తప్పుకోగా.. మరికొన్నిచోట్ల విజయావకాశాలు లేవని కొంతమంది సీనియర్లకు అధిష్ఠానం టికెట్లను నిరాకరించింది. సీనియర్ లీడర్లు జానారెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి ఈసారి ఎన్నికలకు దూరంగా ఉండి తమ వారసులను పోటీకి దింపారు. పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలను మార్చకున్నా.. గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను మాత్రం మార్చింది. రేవంత్‌రెడ్డి రెండు స్థానాల్లో పోటీ చేస్తుండటం తో మాజీ మంత్రి షబ్బీర్ అలీని కామారెడ్డి నుంచి నిజామాబాద్ అర్బన్‌కు మార్చింది. పార్టీలో కొత్తగా చేరిన వారికి, బలమైన అభ్యర్థులకు సీనియర్ల స్థానాల్లో అవకాశాలు కల్పించింది. ఫలితంగా జనగామలో పొన్నాల లక్ష్మయ్య, వనపర్తిలో చిన్నారెడ్డికి టికెట్లు ఇవ్వలేదు. సిర్పూర్, చెన్నూరు, ఖానాపూర్, బోథ్, నిర్మల్, ఆదిలాబాద్, ముథోల్, ఆర్మూర్, బాల్కొండ, జుక్కల్, బాన్సువాడ తదితర 50 స్థానాల అభ్యర్థులను మార్చింది. పొన్నాల పార్టీని వీడినా పట్టించుకోలేదు. కాంగ్రెస్ ఈసారి 118 స్థానాల్లో అభ్యర్థులను బరిలోకి దింపింది. వీరిలో ముగ్గురు ఎంపీలు, ఆరుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలుండగా.. 30 మంది ఇతర పార్టీల నుంచి వచ్చినోళ్లు ఉన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన 48 మంది అభ్యర్థులకు కాంగ్రెస్ ఈసారి మళ్లీ అవకాశ మిచ్చింది. పీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్‌రెడ్డి ఈసారి రెండు చోట్ల పోటీకి దిగారు. కొడంగల్‌తో పాటు కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీ పడుతున్నారు. ఎంపీలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అసెంబ్లీ బరిలో నిలిచారు. ఇక బిజెపి విషయానికి వస్తే..గత అసెంబ్లీ ఎన్నికల్లో 117 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ.. ఈసారి జనసేనతో పొత్తు పెట్టుకొని ఆ పార్టీకి ఎనిమిది స్థానాలు ఇచ్చింది. మిగతా 111 స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఎంపీలు బండి సంజయ్(కరీంనగర్), ధర్మపురి అర్వింద్ (కోరుట్ల), సోయం బాపురావు (బోథ్) అసెంబ్లీ బరిలో నిలిచారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తన సొంత సెగ్మెంట్ తో పాటు సీఎం కేసీఆర్‌పై గజ్వేల్ లో పోటీ చేస్తున్నారు. గోషామహల్ నుంచి రాజాసింగ్ మరోసారి పోటీకి దిగుతున్నారు. దుబ్బాక నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్‌రావు మళ్లీ పోటీ చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే పార్టీ పరిస్థితి కాస్త మెరుగు పడటంతో పోటీకి ఆశావహుల సంఖ్య పెరిగింది. ఇతర పార్టీల నుంచి భాజపాలోకి వచ్చిన వారూ పెరిగారు. అదే సమయంలో పార్టీలోని కొంతమంది పాత నేతలు వివిధ కారణాలతో పోటీకి దూరం అయ్యారు. గతంలో పోటీచేసిన అభ్యర్థులతో అంతగా ప్రభావంలేదని కూడా పార్టీ గుర్తించింది. ఈ సమీకరణాలన్నింటినీ సర్దుబాటు చేసే క్రమంలో పార్టీ అనేక చోట్ల కొత్త అభ్యర్థుల వైపు మొగ్గ చూపింది. కొత్త అభ్యర్థుల నుంచి ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులను ఆహ్వానించింది. వాటిపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ జరపడంతోపాటు సీనియర్లు, పార్టీ నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంది. నామినేషన్ల పక్రియ ముగిసేవరకు అభ్యర్థుల ఎంపికను ప్రాధాన్య అంశంగా భావించి నిర్ణయం తీసుకుంది. 2018 ఎన్నికల్లో పోటీ చేసిన అత్యధిక అభ్యర్థుల స్థానాల్లో కొత్తవారికే టికెట్లు ఇచ్చింది. అంబర్‌పేటలో కిషన్‌రెడ్డి, ముషీరాబాద్‌లో కె.లక్ష్మణ్ పోటీకి దూరంగా ఉన్నారు. 23 స్థానాల టికెట్లను పాత అభ్యర్థులకే ఇచ్చింది. 8 స్థానాలను జనసేనకు కేటాయించింది. నిజామాబాద్ గ్రామీణం, నగరం, ఆర్మూర్, కోరుట్ల, సిరిసిల్ల, సిద్దిపేట, బెల్లంపల్లి, నిర్మల్, బోధన్, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బాల్కొండ, మహబూబ్‌నగర్, గద్వాల, వరంగల్ తూర్పు, పశ్చిమ తదితర 88 స్థానాల్లో కొత్తవారికి అవకాశం ఇచ్చింది. ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరి టికెట్ దక్కించుకున్న నేతలు 20 మంది ఉన్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన 22 మంది అభ్యర్థులకు మళ్లీ టికెట్లు ఇచ్చారు. మిగతా స్థానాల్లో కొత్త అభ్యర్థులను పోటీకి దించారు. ఇక బిఆర్ఎస్ విషయానికి వస్తే.. 2018 ఎన్నికల్లో భారాస తన ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇవ్వలేదు. మరో 15 నియోజకవర్గాల్లోనూ మార్పులు చేసింది. ఈసారీ అదే మార్పును అవలంబించింది. వారిలో నల్లాల ఓదెలు(చెన్నూరు), బాబూమోహన్(అందోలు), కొండా సురేఖ(వరంగల్ తూర్పు), బొడిగె శోభ(చొప్పదండి), కనకారెడ్డి(మల్కాజిగిరి), సంజీవరావు (వికారాబాద్), ఎం.సుధీర్‌రెడ్డి(మేడ్చల్) ఉన్నారు. అనారోగ్య కారణాలతో మల్కాజిగిరి, వికారాబాద్

ఎమ్మెల్యేలను మార్చారు. మిగిలిన ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తితో టికెట్లు నిరాకరించారు. అభ్యర్థులను మార్చిన అన్ని స్థానాల్లో పార్టీ విజయం సాధించింది. చెన్నూరు, అందోలు, వరంగల్ తూర్పు, చొప్పదండి, మల్కాజిగిరి, వికారాబాద్, మేడ్చల్ స్థానాల్లో వరుసగా బాల్క సుమన్, చంటి క్రాంతికిరణ్, నన్నపనేని నరేందర్, సుంకె రవిశంకర్, మైనంపల్లి హన్మంత్‌రావు, మెతుకు ఆనంద్, మల్లారెడ్డిలకు టికెట్లు ఇవ్వగా వారంతా గెలిచారు. తాజా ఎన్నికల్లో గంప గోవర్ధన్(కామారెడ్డి), టి.రాజయ్య(స్టేషన్ ఘన్‌పూర్), ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి(జనగామ), అబ్రహాం(అలంపూర్), మదన్‌రెడ్డి(నర్సాపూర్), బేతి సుభాష్‌రెడ్డి (ఉప్పల్), మైనంపల్లి హన్మంత్‌రావు(మల్కాజిగిరి), రేఖానాయక్(ఖానాపూర్), కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు (కోరుట్ల), చెన్నమనేని రమేశ్‌బాబు(వేములవాడ), ఆసిఫాబాద్(ఆత్రం సక్కు), బోథ్ (బాపురావు)లకు టికెట్లు ఇవ్వలేదు, వారి స్థానాల్లో కేసీఆర్(సీఎం), కడియం శ్రీహరి(ఎమ్మెల్సీ), పల్లా రాజేశ్వర్‌రెడ్డి(ఎమ్మెల్సీ), విజయుడు, సునీతాలక్ష్మారెడ్డి. బండారి లక్ష్మారెడ్డి, రాజశేఖరరెడ్డి, భూక్యా జాన్సన్, కల్వకుంట్ల సంజయ్, సీహెచ్ లక్ష్మీనర్సింహారావు, కోవా లక్ష్మి, అనిల్‌జాదవ్‌లను నిలిపింది. అలాగే కొత్త అభ్యర్థులుగా... దుబ్బాకలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని, ములుగులో నాగజ్యోతిని, గోషామహల్‌లో నందకిశోర్‌వ్యాస్ బిలాల్‌ను, కార్వాన్‌లో కృష్ణను, చార్మినార్‌లో సలావుద్దీన్ లోడిని బరిలో నిలిపింది. హుజూరాబాద్‌లో ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి టికెట్ ఇచ్చారు. బీఆర్ఎస్119 స్థానాల్లో పోటీ చేస్తుండగా.. వీరిలో 90 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు. పార్టీ చీఫ్, సీఎం కేసీఆర్ తన సిట్టింగ్ స్థానం గజ్వేల్‌తో పాటు కామారెడ్డిలోనూ పోటీ చేస్తున్నారు.ఖానాపూర్, కోరుట్ల, ములుగు, అలంపూర్, మలక్‌పేట, కార్వాన్, చార్మినార్ నియోజకవర్గాల్లో కొత్త అభ్యర్థులకు చాన్స్ ఇచ్చారు. ఉప్పల్, బోథ్ నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన అభ్యర్థు లను పోటీకి దించారు. హుజూరాబాద్, కామారెడ్డి, జనగామ, నర్సాపూర్, గోషామహల్, వేములవాడ, మల్కాజిగిరి నియోజకవర్గాల్లోనూ కొత్త అభ్యర్థులను పోటీకి దించారు. వైరాలో మాజీ ఎమ్మెల్యేకు చాన్స్ ఇచ్చారు. భద్రాచలం, మధిర, నాంపల్లి, బహదూర్‌పురా, చాంద్రాయణగుట్ట, యాకుత్‌పురా, మంథని, సంగారెడ్డి నియోజకవర్గాల్లో గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థులకే మళ్లీ అవకాశం ఇచ్చారు.మొత్తంగా మూడు పార్టీలు గెలుపు లక్ష్యంగా అభ్యర్థులను బరిలోకి దింపామని ప్రకటించుకున్నాయి.

# అభ్యర్థులకు తలనొప్పిగా ఇసి నిబంధనలు

**40 లక్షల పరిమితితో తలపట్టుకుంటున్న అభ్యర్థులు**




హైదరాబాద్,నవంబర్11( అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థి ఖర్చు రూ.40 లక్షలకు మించొద్దని భారత ఎన్నికల సంఘం విధించిన నిబంధన ఇప్పుడు మించిపోతోంది. అభ్యర్థులు ఇబ్బడిముబ్బడిగా ఖర్చు పెట్టినా పరిమితి ఆధారంగా లెక్కలు సిద్ధం చేస్తున్నారు. ఆ పరిమితికి కట్టుబడి ఖర్చు చేయడం అభ్యర్థులకు తలనొప్పిగా మారినా లెక్కల్లో నొక్కుళ్లు తప్పేలా లేవు. . వ్యయ పరిశీలకులు నియోజకవర్గాల్లో జరిగే ప్రతి రాజకీయ కార్యక్రమాన్ని దగ్గరుండి పరిశీలిస్తుండటంతో తమ లెక్క ఎక్కడ పెరిగిపోతుందోనని ఆందోళనకు గురవుతున్నారు. ర్యాలీలు, సమావేశాలు, వాహనాల వినియోగం, భోజనాలు, సభలు నిర్వహించడంపై ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ప్రచారంలో నేతలు ఎన్ని వాహనాలు ఉపయోగిస్తున్నారు, వెంట ఎంతమంది అనుచరులున్నారు, వారు పంపిణీ చేసే కరపత్రాలు, స్టిక్కర్లు, కండువాలు, ఇతరత్రా వస్తువులను వ్యయ పరిశీలకులు అంచనాగా లెక్కిస్తుంటారు. నేతలు, వారి కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్య, అవి ఎలాంటి వాహనాలనే వివరాలను నమోదు చేసుకుని.. వాటిని ఎన్నికల సంఘం నిర్దేశించిన రోజువారీ అద్దె మొత్తాన్ని అభ్యర్థుల ఎన్నికల ఖర్చులో జమ చేస్తారు. ఫంక్షన్‌హాళ్లలో సమావేశం నిర్వహిస్తే దాని అద్దెతోపాటు అక్కడికి వచ్చేవారు, వారికి వడ్డించిన భోజనాలు, టీ, కాఫీలు, నీళ్లు, బిర్యానీలు, ఇతరత్రా ఆహార పదార్థాలను వేర్వేరుగా అయ్యే ఖర్చు కూడా పద్దులో చేరుతుంది. ఈ నేపథ్యంలో వ్యయ పరిశీలకుల కళ్లుగప్పి ప్రచారం చేసేందుకు పలువురు అభ్యర్థులు ప్రయత్నిస్తుంటారు. అభ్యర్థులు కూడా రోజువారీ ఖర్చు వివరాలను ఎన్నికల సంఘానికి అందించాలి. చాలామంది వ్యయాన్ని తగ్గించి చూపుతుంటారు.నామినేషన్ దాఖలైన రోజు నుంచి అభ్యర్థి ఖర్చును ఎన్నికల సంఘం లెక్కిస్తుంది. అప్పటివరకు వారి తరఫున జరిగే ప్రచార ఖర్చు పార్టీ ఖాతాలో చేరుతుంది. అందువల్ల కొందరు అభ్యర్థులు చివరి రెండు, మూడు రోజుల్లో దాఖలు చేస్తుంటారు.

ర్యాలీలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ, హోర్డింగులు, బ్యానర్ల ఏర్పాటు, వాహనాల్లో ప్రచారం, కార్యకర్తలతో సమావేశాలు, ఇతరత్రాలకు ముందస్తు అనుమతి తప్పనిసరి. జిల్లా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటైన సువిధ కేంద్రాల్లో తీసుకోవాలి. అనుమతుల జారీ ఆలస్యమవుతోంది. 48గంటల్లో ఇస్తామని అధికారులు చెబుతుండగా అంతకు మించి సమయం పడుతోందని నేతలంట

# కరీంనగర్ జిల్లాలో ఇద్దరు ఎంపిల పోటీ

**రంగంలో బండి సంజయ్, ధర్మపురి అర్వింద్‌లు**

**విద్యాసాగర్ రావు తనయుడు వికాస్ రావు పోటీ**

**మొత్తం 307 మంది నామినేషన్లు దాఖలు**

కరీంనగర్,నవంబర్11 అసెంబ్లీ ఎన్నికల్లో కీలక ఘట్టం ముగిసింది. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ పక్రియ శుక్రవారంతో ముగిసింది. దీంతో అభ్యర్థులు ప్రచారంపై ఇక మరింత ఫోకస్ పెట్టనున్నారు. 2018 ఎన్నికల్లో మొత్తంగా 211 మంది నామినేషన్లు వేయగా.. ఈసారి ఆ సంఖ్య 307కి చేరింది. గతంతో పోలిస్తే గుర్తింపు పొందిన పార్టీలు, స్వతంత్రుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఉమ్మడి కరీంనరగ్ జిల్లా ఇద్దరు బిజెపి ఎంపిలు రంగంలో నిలిచారు. కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కరీంనగర్‌లో మంత్రి గంగులను ఢీకొనబోతున్నారు. కోరుట్లలో నిజామబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ బరిలోకి దిగారు. వేములవాడనుంచి మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు తనయుడు వికాస్ రావు రాజకీయ అరంగేట్రం చేస్తున్నారు. నామినేషన్ల ... పూర్తి కావడంతో అభ్యర్థులు ... ముమ్మరం చేయనున్నారు. తమ గుర్తులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జోరుని చూపించబోతున్నారు. స్వతంత్ర అభ్యర్థులు మాత్రం ఈ నెల 15న తమకు కేటాయించే గుర్తుల ఆధారంగా ప్రజలను ఓట్లు అడిగేందుకు ఇళ్ల వద్దకు వెళ్లనున్నారు. ఈ నెల 30వ తేదీన ఎన్నికలు జరుగనుండటంతో ప్రచారానికి ఉన్న కొద్దిరోజుల సమయాన్ని చాలా కీలకంగా ప్రచారం చేయబోతు న్నారు. ఇప్పటికే ఒక దఫా గ్రామాలు, పట్టణాల్లో పర్యటిం చిన అభ్యర్థులు మరోసారి ప్రచార షెడ్యూల్‌ను సిద్ధం చేసుకుంటున్నారు. ముఖ్యనేతల ను ఆహ్వానిం చడంతోపాటు రోడ్‌షోలు, సభలు, సమావేశాలతో ఎన్నికల సందడిని మరింతగా పెంచబోతున్నారు. నాలుగు జిల్లాల పరిధిలోని 12 అసెంబ్లీ స్థానాల్లో బరిలో నిలిచేందుకు మొత్తం 307 మంది అభ్యర్థులు 568 సెట్లను దాఖలు చేశారు. ప్రధాన పార్టీలైన భారాస, కాంగ్రెస్, భాజపా, బీఎస్పీల తరపున అన్ని నియోజ కవర్గాల్లో అభ్యర్థులు నామినేషన్లు వేశారు. వీరితోపాటు ఇతర గుర్తింపు పొందిన పార్టీల తరపున కొందరు, స్వతంత్రులు ఇంకొందరు పోటీకి ఉత్సాహాన్ని చూపించారు. గురువారం వరకు 187 మంది ... మంది కొత్తగా నామినేషన్లను వేశారు. భాజపా వేములవాడ టికెట్ తుల ఉమకు మొదట ప్రకటించి తీరా నామినేషన్ సమయానికి బీ-ఫాంను చెన్నమనేని వికాస్‌రావుకు అందించింది. దీంతో తుల ఉమ స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్‌ను దాఖలు చేశారు. పెద్దపల్లిలో భాజపా అభ్యర్థిగా దుగ్యాల ప్రదీప్ నామినేషన్ వేశారు. నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ముగియడంతో వచ్చిన వాటిని ఈ నెల 13న పరిశీలించి అర్హులెవరనేది తేల్చనున్నారు. రెండు రోజులు వరుసగా సెలవు దినాలు (రెండో శనివారం, ఆదివారం) కావడంతో సోమవారం రోజున ఆయా నియోజకవర్గాల వారీగా ఎన్నికల అధికారి సమక్షంలో అధికారులు ప్రతి అభ్యర్థి నామినేషన్‌తోపాటు, అఫిడవిట్, పార్టీల తరపున అందించే బీ-ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించనున్నారు.

అదే రోజు సాయంత్రం తిరస్కరణకు గురైన వారి జాబితాను, అర్హుల జాబితాను కార్యాలయాల వద్ద నోటీసు బోర్డులో అతికిస్తారు. వెబ్‌సైట్‌లోనూ వివరాల్ని పొందుపరుస్తారు. ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరైనా నామినేషన్‌ను ...

# ఎన్నికల ప్రచారంలో మద్యం కిక్కు

**అక్రమ మద్యం రవాణాపై అధికారుల నజర్**


**ఫిర్యాదుల ఆధారంగా ఎక్కడికక్కడే పట్టివేత**

నిజామాబాద్,నవంబర్11):ఎన్నికల నామినేషన్ల పక్రియ నేటితో ముగియనుండటంతో పార్టీల ప్రచారం పర్వం వేడెక్కనుంది. ఇందులో మద్యం పంపిణీ పాత్ర ప్రధానం కావడంతో దీనిని ఎక్కడికక్కడ అడ్డుకునేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగానే ఆబ్కారీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లాలో లభించే మద్యం నాణ్యత, అక్రమ నకిలీ మద్యం తరలింపు, నిల్వపై అధికారులకు ఫిర్యాదు చేయొచ్చు. ఇందుకోసం అధికారులు ప్రత్యేక యాప్, టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వాటిలో ముఖ్యమైనది మద్యం. ఈ ఎన్నికల్లో అభ్యర్థులు పెద్ద ఎత్తున మద్యం పంపిణీ చేసే అవకాశం ఉంది. గోవా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో మద్యం తక్కువ ధరకు దొరుకుతుండటంతో అక్కడ కొనుగోలు చేసిన మద్యం కొందరు రాష్ట్రానికి తీసుకొచ్చే అవకాశం ఉంది. సరిహద్దుల్లోని చెక్ పోస్టుల వద్ద తనిఖీల్లో ఇతర రాష్ట్రాల మద్యం పట్టుబడు తోంది. ఇదేసమయంలో పోటీ చేసే అభ్యర్థులు పెద్ద మొత్తంలో మద్యం నిల్వ చేసేందుకు వెనకాడటం లేదు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని ప్రధాన పార్టీల అభ్యర్థులు మద్యం దుకాణాదారులకు రూ.కోట్ల విలువైన మద్యం సరఫరా కోసం ముందస్తుగా డబ్బులు చెల్లించినట్లు సమాచారం. డిపోల నుంచి మద్యం నేరుగా వారు సూచించిన చోటుకు చేరవేసేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. దీనికి తోడు ఈ నెలాఖరుతో మద్యం దుకాణాల టెండర్లు ముగియనున్నాయి. కొత్తగా దుకాణాలు దక్కని కొందరు లైసెన్సుదారులు ఈ ఎన్నికల్లో కల్తీ మద్యం పారించేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. ఎన్నికల నేపథ్యంలో ఎక్కడపడితే అక్కడ మద్యం, నాటు సారా పట్టుబడుతోంది. ఈ నేపథ్యంలో అక్రమ మద్యం, నిల్వ, సరఫరా తదితర విషయాలపై దృష్టి సారించారు. ఇది హైదరాబాద్‌లోని ఆబ్కారీ శాఖ కార్యాలయం కేంద్రంగా పనిచేస్తుంది.




## ఇంధన దిగ్గజం కోల్ ఇండియా లాభాల పంట

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023-24) రెండో త్రైమాసికంలో ప్రభుత్వ రంగ ఇంధన దిగ్గజం కోల్ ఇండియా పటిష్ట ఫలితాలు సాధించింది. జూలై-సెప్టెంబర్(క్యూ2)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 13 శాతం పుంజుకుని రూ.6,800 కోట్లను తాకింది. అధిక అమ్మకాలు ఇందుకుసహకరించాయి.గతేడాది(2022-23) ఇదే కాలంలో రూ. 6,044 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు షేరుకి రూ. 15.25 చొప్పున తొలి మధ్యంతర డివిడెండును బోర్డు ప్రకటించింది. కాగా.. మొత్తం అమ్మకాలు సైతం రూ. 27,539 కోట్ల నుంచి రూ. 29,978 కోట్లకు ఎగసింది. అయితే మొత్తం వ్యయాలు 9 శాతం పెరిగి రూ. 26,000



కోట్లను దాటాయి.

## ఈ నెలలోనే డస్టర్ రీ లాంచ్‌బీ ఇవే లేటెస్ట్ మోడల్ ప్రత్యేకతలు

రెనో ఇండియా తన పాపులర్ ఎస్‌యూవీ డస్టర్‌ను భారత మార్కెట్లో తిరిగి విడుదల చేయడానికి సిద్ధమవుతోంది. ఇటీవల, లేటెస్ట్ డస్టర్ డిజైన్ ఫోటోలు కూడా ఇంటర్నెట్లో ప్రత్యక్షమయ్యాయి.

ఈ కొత్త డస్టర్ 4.6 మీటర్ల పొడవు గల 3-వరుసల %ూఖఎ% అయిన బిగ్‌స్టర్ కాన్సెప్ట్ నుండి ప్రేరణ పొందినట్లు తెలుస్తోంది. ఈ లేటెస్ట్ డస్టర్ ను నవంబర్ 29న భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా లాంచ్ చేయనున్నారు.




**పవర్ ఫుల్ ఇంజన్**

ఈ లేటెస్ట్ మోడల్ డస్టర్ లో మరింత శక్తివంతమైన, మెరుగైన మైలేజీ ఇచ్చే ఇంజన్ ను అమర్చారు. అలాగే, వివిధ కనెక్టివిటీ ఫీచర్లను కొత్తగా ఇంట్రడ్యూస్ చేశారు. అప్పుడప్పుడే ఎస్ యూవీ ల విప్లవం ప్రారంభమవుతున్న 2013లో మొదటి తరం డస్టర్ మార్కెట్లోకి వచ్చింది. అయితే వివిధ కారణాల వల్ల 2021 లో డస్టర్ ఉత్పత్తిని నిలిపివేశారు. మళ్లీ ఇప్పుడు పూర్తిగా అప్ గ్రేడ్ చేసిన డస్టర్ ను మార్కెట్లోకి తీసుకువస్తున్నారు. ఈ డస్టర్ హ్యుందాయ్ క్రెటా, మారుతి గ్రాండ్ విటారా, కియా సెల్టోస్, %వీ+% హెక్టర్, కియా కారెన్స్, హ్యుందాయ్ అల్కాజార్, మహీంద్రా %శఖఎ%700 వంటి మోడల్స్ కు గట్టి పోటీ ఇవ్వనుంది.

**ఎంటర్టైన్ మెంట్ ఫీచర్స్**

ఈ లేటెస్ట్ డస్టర్ లో ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటోలను సపోర్ట్ చేసే 8-అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ ఉంటుంది.ఇందులో అల్టిమీటర్, 4%శ%4 మానిటర్, మల్టీవ్యూ కెమెరా, బ్లైండ్ స్పాట్ మానిటర్, లెదర్ అప్‌హోల్‌స్టరీ, క్రూయిజ్ కంట్రోల్, సెంటర్ కన్సోల్, 3.5-అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఆటోమేటిక్ హెడ్‌లైట్లు మొదలైన ఎక్స్ట్రా ఫీచర్స్ ఉన్నాయి.

**మెకానికల్ చేంజెస్**

ఈ లేటెస్ట్ డస్టర్ లో 4%శ%4 డ్రైవ్‌ట్రెయిన్, హైబ్రిడ్ పవర్‌ట్రెయిన్ ఉంటుందని సమాచారం. అలాగే, ఇందులో 1.2-లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్ లేదా 1.3-లీటర్ టర్బో పెట్రోల్ ఇంజన్ ఉండవచ్చు. లీటర్ కు 25 కిమీల వరకు మైలేజీ వచ్చేలా దీన్ని రూపొందిస్తున్నారు. 2021లో, హ్యుందాయ్ క్రెటా, కియా సెల్టోస్, మారుతి బ్రెజ్జా మరియు %వీ+% ఆస్టర్ వంటి కాంపాక్ట్ %ూఖఎ%లతో డస్టర్ పోటీ పడలేకపోయింది. జూలై - డిసెంబర్ 2021 మధ్య కేవలం 1500 డస్టర్ కార్లు మాత్రమే సేల్ అయ్యాయి. జనవరి 2022 నుండి అమ్మకాలు పూర్తిగా నిలిచిపోయాయి.

## ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకుపై సైబర్ అటాక్

ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీరంగం దూసుకుపోతోంది. దానికితోడుమోసాలూ అదే మాదిరి పెరుగుతున్నాయి. సాధారణ ప్రజల నుంచి దిగ్గజ సంస్థల వరకు అందరూ వీటి బారిన పడుతున్నారు.తాజాగా ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంక్‌పై రాన్సమ్‌వేర్ దాడి జరిగినట్లు మీడియా నివేదికలు చెబుతున్నాయి.ప్రపంచంలోనే అతిపెద్ద బ్యాంకు అయిన చైనాకు చెందిన ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ చైనా(ఐసీబీసీ)పై సైబర్‌దాడి జరిగినట్లు సమాచారం. ఆ బ్యాంకుకు అనుబంధంగా ఉన్న అమెరికాలోని ఐసీబీసీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌పై రాన్సమ్‌వేర్ దాడి జరిగినట్లు మీడియా కథనాలు వచ్చాయి. అయితే సైబర్ దాడిని వెంటనే గుర్తించినట్లు ఐసీబీసీ తెలిపింది.

ఈ దాడి ఎవరు చేశారనే విషయాలను వెల్లడించలేదు. దీనిపై పూర్తి విచారణ జరగాల్సి ఉందని బ్యాంకు అధికారులు చెప్పారు. ఐసీబీసీ ఫైనాన్షియల్ సర్వీసెస్ సైట్‌లను పునరుద్ధరించేందుకు తమ భద్రతా నిపుణుల బృందం పనిచేస్తుందని బ్యాంకు వర్గాలు తెలిపాయి.బుధవారం జరిగిన యూఎస్ ట్రెజరీ ట్రేడ్‌లు, గురువారం నాటి స్వల్పకాల రుణాలైన రెపో ఫైనాన్సింగ్ ట్రేడ్‌లను విజయవంతంగా క్లియర్ చేసినట్లు ఐసీబీసీ చెప్పింది. అయితే ఈసైబర్‌దాడికి సంబంధించి ఫెడరల్ రెగ్యులేటర్‌లతో పాటు ఆర్థిక రంగ నిపుణులతో నిత్యం పరిస్థితులను పరిశీలిస్తున్నట్లు యూఎస్ ట్రెజరీ విభాగం వివరించింది. చైనాతో సంబంధం లేకుండా



యూఎస్ కార్యకలాపాలు స్వతంత్రంగా జరుగుతాయని ఐసీబీసీ వెల్లడించింది. మార్కెట్‌పై ఈ ఘటన పరిమిత ప్రభావాన్ని చూపినట్లు బ్రోకర్ డీలర్ కర్వేచర్ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్ స్కాట్ స్క్రిమ్ పేర్కొన్నారు. ఈ ఘటనపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్బిన్ మాట్లాడుతూ సైబర్‌దాడి తర్వాత ఐసీబీసీ వెంటనే స్పందించి చర్యలు తీసుకుందని తెలిపారు

కొన్ని మీడియా సంస్థల కథనం ప్రకారం సైబర్‌దాడికి ఉపయోగించిన సాఫ్ట్‌వేర్ వివరాలు లభించినట్లు సమాచారం. స్వీడిష్ సైబర్ సెక్యూరిటీ సంస్థ ట్రూసెక్ వ్యవస్థాపకుడు మార్కస్ ముర్రే మాట్లాడుతూ ఈ దాడికి లాక్‌బిట్ 3.0 అనే రాన్సమ్‌వేర్‌ను ఉపయోగించారని చెప్పారు. ఈ రకమైన రాన్సమ్‌వేర్ అనేక మార్గాల్లో సంస్థలోని సాఫ్ట్‌వేర్‌లో ప్రవేశించే అవకాశం ఉందని ముర్రే అన్నారు. ఉదాహరణకు ఎవరైనా ఈమెయిల్‌లోని స్పామ్ లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా కూడా ఇది సాఫ్ట్‌వేర్‌లోకి ప్రవేశిస్తుందని చెప్పారు. కంపెనీకి సంబంధించిన కీలక సమాచారాన్ని సేకరించడం దీని లక్ష్యమన్నారు.




వన్డే వరల్డ్‌కప్-2023లో సెమీస్ రేసులో నిలుస్తామంటూ ధీమా వ్యక్తం చేసిన పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజంకు చేదు అనుభవం ఎదురైంది.కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా బాబర్ టాస్ ఓడిపోవడంతో పాకిస్తాన్ ఓటమి దాదాపు ఖాయమైపోయింది.

ప్రపంచకప్ లీగ్ దశలో భాగంగా శ్రీలంకపై జయభేరి మోగించి న్యూజిలాండ్ అనధికారికంగా సెమీస్ బెర్తును ఖాయం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, సాంకేతికంగా పాక్‌కు ఇంకా దింపుడుకళ్లెం ఆశలు ఉండేవి.

ఇంగ్లండ్‌పై 287 పరుగులతో గెలవడం లేదంటే.. ఇంగ్లండ్ విధించిన ఎంతటి లక్ష్యాన్నైనా 3 ఓవర్లలోపు ఛేదించడం వంటి సమీకరణలు ఉన్నాయి. అయితే, గత రికార్డుల దృష్ట్యా ఇది ఏ రకంగా చూసినా అసాధ్యంగానే కనిపిస్తోంది.

ఇక తాజాగా ఇంగ్లండ్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకోవడంతో పాక్ సెమీస్ రేసు నుంచి నిష్క్రమించడం లాంఛనమే అయింది. ఈ నేపథ్యంలో మ్యాచ్‌కు ముందు బాబర్ ఆజం మాట్లాడుతూ.. ఇంగ్లండ్‌తో మ్యాచ్ గెలిచి.. రన్‌రేటు భారీగా పెంచుకుంటామని తెలిపాడు.

అయితే, అద్భుతం జరిగితే తప్ప అతడి మాటలు నిజమయ్యే ఛాన్స్ లేదు! కాబట్టి పాక్ ఖేల్ టాస్ వద్ద ఖతమైందని చెప్పొచ్చు! కానీ.. బాబర్ చెప్పినట్లు క్రికెట్‌లో ఎప్పుడు, ఏమైనా జరగొచ్చు.. ఏమో గుర్రం ఎగరావచ్చు అంటారా?! అయితే, పాజిటివిటీకి అది పరాకాష్ట లాంటిదే! సమీకరణాల దృష్ట్యా అలాంటి అవకాశం ఇప్పుడైతే లేదు మరి!!

## మా జట్టు కంటే అఫ్ఘానిస్తాన్ ఎంతో బెటర్

వన్డే వరల్డ్‌కప్-2023లో పాకిస్తాన్ తమ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయడంలో విఫలమైంది. టోర్నీ ఆరంభ మ్యాచ్‌ల్లో అదరగొట్టిన పాకిస్తాన్.. తర్వాతి మ్యాచ్‌ల్లో మాత్రం వరుస ఓటముల చవిచూసింది.

దీంతో ఇటువంటి పోటీ ఇవ్వకుండా టోర్నీ నుంచి పాక్ నిష్క్రమిస్తుందని అంతా భావించారు. కానీ బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌పై అద్భుత విజయాలు సాధించినపాకిస్తాన్ మళ్లీ సెమీస్ రేసులో నిలిచింది.

అయితే శ్రీలంకపై కీలక మ్యాచ్‌లో ఘన విజయం సాధించిన న్యూజిలాండ్.. పాక్ సెమీస్ ఆశలపై నీళ్లు జల్లింది. అయితే పాకిస్తాన్ తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో ఇంగ్లండ్‌పై 287 పరుగులతో తేడాతో విజయం సాధిస్తే సెమీస్‌కు చేరే ఛాన్స్ ఉండేది. కానీ ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లో పాకిస్తాన్ టాస్ ఓడిపోవడంతో సెమీస్‌కు చేరే దారులు మూసుకుపోయాయి.

ఇక తాజాగా పాకిస్తాన్ జట్టును ఉద్దేశించి ఆ దేశ మాజీ కెప్టెన్ షోయబ్ మాలిక్ కీలక వ్యాఖ్యలు చేశాడు. పాక్ జట్టు కంటే అఫ్ఘానిస్తాన్ ఎంతో బెటర్ అని మాలిక్




అభిప్రాయపడ్డాడు. “వన్డే ప్రపంచకప్-2023లో మా జట్టు కంటే అఫ్ఘానిస్తాన్ మెరుగైన క్రికెట్ ఆడింది. అఫ్ఘాన్స్ అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శన కనబరిచారు” అని పెవిలియన్ షోలో మాలిక్ పేర్కొన్నాడు.

ఇదో షోలో మరో పాక్ క్రికెట్ దిగ్గజం వసీం అక్రమ్ మాట్లాడుతూ..”అఫ్ఘానిస్తాన్ జట్టు మాకంటే బలంగా కన్పించింది. మా బాయ్స్ నిరంతరం క్రికెట్ ఆడటం వల్ల బాగా అలసిపోయారు. నిజంగా అఫ్ఘానిస్తాన్ మాత్రం అద్భుతమైన క్రికెట్ ఆడిందని చెప్పుకొచ్చాడు.

## అదంతా చూస్తూ జడేజా కచ్చితంగా ఏడ్చే ఉంటాడు.

2023: వన్డే ప్రపంచకప?-2023లో అఫ్గనిస్తాన్ మునుపెన్నడూ లేని విధంగా అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. డిఫెండింగ్ చాంపియన్ ఇంగ్లండ్‌కు కూడా సాధ్యం కాని రీతిలో సెమీస్ రేసులో నిలిచి మేటి జట్లకు సవాల్ విసిరింది.స్పిన్ మాత్రమే అఫ్గన్ బలం అనుకున్న వాళ్లకు బ్యాటింగ్‌లోనూ తాము తక్కువేం కాదంటూ యువ ఆటగాడు ఇబ్రహీం జద్రాన్, కెప్టెన్ హష్మతుల్లా షాహిది నిరూపించారు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన జద్రాన్ అఫ్గన్ తరఫున వరల్డ్‌కప్‌లో తొలి సెంచరీ బాదిన బ్యాటర్‌గానూ చరిత్ర సృష్టించాడు.లీగ్ దశలో ఆడిన మొత్తం తొమ్మిది మ్యాచ్‌లలో నాలుగింట జట్టును గెలిపించి హష్మతుల్లా సైతం సారథిగా తన ముద్ర వేయగలిగాడు. అయితే, అఫ్గన్ విజయాల వెనుక టీమిండియా మాజీ క్రికెటర్ అజయ్ జడేజా పాత్ర కీలకం అన్న విషయం తెలిసిందే. మెంటార్‌గా జట్టుకు మార్గదర్శనం చేసి ఈస్థాయిలో నిలిపిన ఘనత అతడి దక్కుతుంది.ఇదిలా ఉంటే.. వరల్డ్‌కప్-2023లో మాజీ చాంపియన్లు ఇంగ్లండ్, పాకిస్తాన్, శ్రీలంకలను మట్టికరిపించిన అఫ్గనిస్తాన్.. ఐదుసార్లు జగజ్జేత అయిన ఆస్ట్రేలియాను కూడా ఓడించేలా కనిపించింది.



ఆస్ట్రేలియాపై అద్భుతంగా బ్యాటింగ్ చేసి ముంబైలోని ప్రఖ్యాత వాంఖడే వేదికగా 291 పరుగులు సాధించిన హష్మతుల్లా బృందం.. ఆరంభంలోనే వికెట్లు కూల్చి ఆసీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించింది. ఈ క్రమంలో అజయ్ జడేజాతో పాటు అఫ్గనిస్తాన్ శిబిరం మొత్తం సంతోషంలో మునిగిపోయింది.

ఈ క్రమంలో అఫ్గనిస్తాన్ డ్రెస్సింగ్‌రూంలో కదలికల వల్ల సైట్‌స్క్రీన్ డిస్టర్బెన్స్‌గా ఉందంటూ ఆసీస్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ కంప్లైంట్ చేశాడు. దీంతో అతడిని కవ్వించేలా జడేజా డ్యాన్స్ చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అయింది.

# ఆచిత్రం చేయడం నేను చేసిన పెద్ద తప్పు : అనన్య పాండే



విజయ్‌దేవరకొండ, పూరీ జగన్నాథ్ కాంబినేషన్‌లో వచ్చిన లైగర్ సినిమా వచ్చిపోయి ఏడాది దాటిపోయినా ఇంకా వార్తల్లో నిలుస్తూనే ఉంది. ఎంతో హైప్‌తో 2022 ఆగస్టు 25న పాన్ ఇండియాగా వచ్చిన లైగర్ విడుదలైన అన్ని చోట్లా మొదటి ఆట నుంచే నెగెటివ్ టాక్ తెచ్చుకుని భారీ డిజాస్టర్‌గా నిలిచింది. దీంతో చిత్ర డిస్ట్రిబ్యూటర్లు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయి రోడ్లపై ధర్నాలు కూడా చేశారు. ఇప్పటికీ ఆ సమస్య ఇంకా సమసి పోకున్నా ప్రచారంలో లేదు. పూరీ, విజయ్‌లు మాత్రం వేరే చిత్రాలు చేస్తూ బిజీగా ఉన్నారు. అయితే ఈ సినిమాలో కథానాయికగా చేసిన అనన్యాపాండేకు ఇదే తొలి తెలుగు చిత్రం, పాన్ ఇండియా చిత్రం కూడా. కాగా ఇటీవల ఆమె 'కాఫీ విత్ కరణ్' అనే టాక్‌షో సీజన్ 8లో మరో బాలీవుడ్ బ్యూటీ సారా అలీఖాన్‌తో కలిసి పాల్గొంది. ఈ సందర్భంగా అమ్మడు చేసిన కామెంట్స్‌తో లైగర్ సినిమా పేరు మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చింది.

కార్యక్రమంలో ఓ సందర్భంలో లైగర్ సినిమాకు సంబంధించిన అంశాలు చర్చకు రాగా అనన్య మాట్లాడుతూ 'కరణ్ జోహార్, నా తల్లి భావన, తండ్రి చుంకీపాండేల బలవంతంతో' ఆ సినిమా చేశానని తెలిపింది. ఆ చిత్రం చేయడం నేను చేసిన పెద్ద తప్పని, నా జీవితంలో అంత చెత్త రివ్యూ ఏ సినిమాకు రాలేదని చెప్పుకొచ్చింది. ఇదిలాఉండగా సినిమాను హిందీలో సమర్పించిన కరణ్ జోహార్ మాట్లాడుతూ ఈ సినిమాలో సారా అలీఖాన్‌ను ఓ ప్రత్యేక పాట చేయమని కోరామని కానీ ఆమె అంగీకరించలేదనే ఓ సీక్రెట్‌ను బయట పెట్టగా ఇప్పుడు ఈ ఇంటర్వ్యూ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.





# ప్రముఖ సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతి

టాలీవుడ్ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటుడు చంద్రమోహన్ మృతి చెందారు. ప్రస్తుతం ఆయన వయసు 82. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రముఖులు చంద్రమోహన్ మృతికి సంతాపం తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఇక ఆయన అంత్యక్రియలు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. 1942 మే 23న కృష్ణా జిల్లా పమిడిముక్కలలో ఆయన జన్మించారు. చంద్రమోహన్ అసలు పేరు మల్లంపల్లి చంద్రశేఖర్. బాపట్లలో బీఎస్సీ పూర్తి చేశారు. ఆ తర్వాత ఏలూరులో పనిచేశారు. సినిమాల్లో నటించాలనే ఉత్సాహంతో మద్రాసు వెళ్లి

# లంగా ఓణీలో మెరిసిపోయిన జాన్వీ కపూర్



అలనాటి తార దివంగత నటి శ్రీదేవి కుమార్తె జాన్వీ కపూర్ గురించి కొత్తగా పరిచయాలు అవసరం లేదు. బాలీవుడ్‌లో చేసినవి కొన్ని సినిమాలైనా.. తనదైన గ్లామర్ మరియు యాక్టింగ్‌తో యూత్‌కు ఆరాధ్య హీరోయిన్ అయింది. అయితే ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి చాలా కాలమే అయినా ఈ భామకు సరైన బ్రేక్ రాలేదు. కానీ మంచి నటిగా మాత్రం నిరూపించుకుంది. ఇక ప్రస్తుతం టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ హీరోగా వస్తున్న దేవర చిత్రంలో కథనాయికగా నటిస్తుంది. అయితే ఎప్పుడు వెస్టర్న్? డ్రెస్?లలో కనిపించే జాన్వీ తాజాగా సాంప్రదాయ లుక్‌లో కనిపించింది. దీపావళి పండగ సందర్భంగా బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ ఇచ్చిన పార్టీలో జాన్వీ కపూర్ ( ఈమె సోదరి ఖుషి కపూర్ లంగా ఓణీలో మెరిసిపోతూ ఫోటోలకు ఫోజులిచ్చారు. జాన్వీ.. ఊదా రంగు కలర్?లో, ఖుషి లైట్ గ్రీన్ అండ్ పింక్ కలర్ ఓట్?ఫిట్?లో మెరిశారు. కాగా.. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు దేవర సినిమా నుంచి రీసెంట్?గా లంగా ఓణీలో విడుదలైన జాన్వీ కపూర్ లుక్? అభిమానులను బాగా ఆకట్టుకుంది.

# సల్మాన్ ఖాన్ నటించిన టైగర్ 3 ఎన్టీఆర్ ఎన్టీఆర్?



టైగర్3 ప్రాంఛైజీలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ట్రెండ్ సెట్ చేశాయని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పుడు ఇదే జోనర్‌లో టైగర్ 3 రాబోతుంది. మనీశ్ శర్మ ఈ మూవీకి దర్శకత్వం వహిస్తున్నాడు. దీపావళి కానుకగా ఈ సినిమా నవంబర్ 12 న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. అయితే ఈ సినిమా విడుదలకు ఇంకా కొన్ని గంటలే మిగిలివుంది. ఈ నేపథ్యంలో ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే 'టైగర్ 3 సినిమాటిక్ యూనివర్స్‌లో పఠాన్‌గా షారుక్ ఖాన్, మేజర్ కబీర్ ధలీవాల్ పాత్రలో హృతిక్‌రోషన్ గెస్ట్ రోల్స్‌లో రానున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఈ స్పై యూనివర్స్‌లోకి తాజాగా మరో స్టార్ హీరో ఎంటర్ అయ్యాడు. ఇంతకీ అతను ఎవరో కాదు. టాలీవుడ్ స్టార్ హీరో యంగ్‌టైగర్ ఎన్టీఆర్ . అవును.. 'టైగర్ 3'లో తారక్ స్పెషల్ కామియో ఉన్నట్లు తెలుస్తుంది. యష్ రాజ్ ఫిలిమ్స్ యూనివర్స్‌లో భాగంగా వస్తున్న 'వార్ 2'లో హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ కలిసి నటించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో ఎన్టీఆర్ విలన్‌గా నటిస్తున్నట్లు సమాచారం. అయితే తాజాగా ఈ రోల్‌కి సంబంధించి 'టైగర్ 3' లో ఇంట్రో ఉండనున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇక ఇది నిజమో కాదో అన్నది తెలియాలంటే రేపు విడుదలవుతున్న టైగర్ 3 చూస్తేనే తెలుస్తుంది.

యాక్షన్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను దీపావళి కానుకగా నవంబర్ 12న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ ఈ సినిమా ఏకకాలంలో రిలీజ్ కాబోతుంది. యష్ రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న ఈ సినిమాలో సల్మాన్‌కు జోడీగా బాలీవుడ్ భామ కత్రినా కైఫ్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక గతంలో ఈ సిరీస్‌లో తెరకెక్కిన ఏకా థా టైగర్, టైగర్ జిందా హే సినిమాలు బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్ళను సాధించాయి.

